నాలుగు పేజీలు అ.జ. 0—1—0

గోలకొండ పత్రిక

హైదరాబాద్ 21-5-55 శనివారం

తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

స్థాపితము 1925 | రిజిష్టర్డ్ H నెం. 45 | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఎ. | సంపుటము 8 | సంచిక 115

తుఫాను బీభత్సం, నష్టాలు

మద్రాసు, మే 20

బంగాళాఖాతంలో వాయుగుండంవల్ల తమిళనాడులో కురిసిన అధికవర్షాలకు కొన్ని లక్షల విలువజేసే అరటి, కాఫీ, నారింజపండ్లు నాశనమయ్యాయి 62 మైళ్ళ వేగంతో వీచిన తుఫానుగాలికి ఇళ్ళ కప్పులు, టెలిఫోన్ స్తంభాలు, చెట్లు కూలిపోయాయి. ఇర్రావాడీ అశేనాళ కొబైకోడ్ వస్తూముక్కలు ముక్కలైంది. ఇరువురు కానరావడంలేదు. అలెప్పీ, కొబైకానాలుల్లో కూడా రణాజా సౌకర్యాలకు లక్షలాది నష్టం కలిగింది

అన్ని చర్మ వ్యాధులకు అమృతాంజన్ వారి తామరమందునే వాడుడు

అమృతాంజన్ లిమిటెడ్
బొంబాయి మద్రాసు కలకత్తా

వడవలో జాన్ బిగ్లె



నేటి సాయంత్రం పబ్లిక్ గార్డెన్స్‌లోని అజంతా పెవిలియన్‌లో నన్నలాల్ మంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డిగారు ప్రారంభించనున్న అమెరికన్ చిత్రకళా ప్రదర్శనంలోని ఒక మానె రంగుల చిత్రం వడవ ప్రయాణాలందు ఆనక్తిగల ఫిలడెల్ఫియా ఆర్టిస్టు శామ్యుల్ తోమ్కిన్స్ (1844-1916) రచించిన యీ చిత్రం కనెక్టికట్‌కు చెందిన న్యూహెవన్‌లోని యేల్ యూనివర్సిటీ చిత్రకళాలయంనుండి సంపాదింపబడింది.

పలువురు అమెరికన్లు రచించిన చిత్రకళా ఖండాలద్వారా అమెరికన్ చిత్రకళా చరిత్రను తెలియజేసే యీ ప్రదర్శన్ని రేపటినుండి ప్రజలు తర్కించవచ్చును

ఆల్విన్ మెటల్ వర్క్స్

మార్పిడికై సంప్రదింపులు

హైదరాబాద్, మే 20

ఇండస్ట్రియల్ ట్రస్టుఫండ్ నిర్వహిస్తున్న సంస్థలో మినియేచరు యూనిట్ హైదరాబాద్ ప్రభుత్వం భాగంపంచుకొనుటకు సిద్ధంగాలేదని నేడు ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు తెలిపారు-

ప్రాగాటూల్స్ కార్పొరేషన్‌ను రాష్ట్రీకరణ యాజమాన్యంలోనికి మార్చుటకు ప్రయత్నాలు జరుగుచున్నవన్న వార్త నిరాధారమని వీరన్నారు-

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద ప్రాగాటూల్స్ కార్పొరేషన్ మరియు ఆల్విన్ మెటల్ వర్క్స్ విస్తరింపబడగలవని ఆల్విన్ కంపెనీలో రైల్వే కోచిలు రిఫ్రిజిరేటర్లు రోడ్ ట్రాన్స్‌పోర్టు బస్సుల బాడీలు తయారు చేయబడుతున్నవని తెలిపారు వీరు- భారత ప్రభుత్వం ఈ పరిశ్రమల విస్తృతిలో తోడ్పడగలదు-

మెస్సర్స్ అహమద్ అలావొద్దీన్ అండ్ కో మేనేజింగ్ విజంట్సు కామ నిర్వహిస్తున్న పరిశ్రమల మార్పిడికై బిల్లాలతో సంప్రదిస్తున్న వార్తను వీరు ధృవపరచారు- అహమద్ అలావొద్దీన్ కంపెనీ ఆల్విన్ మెటల్ వర్క్స్ మరి కొన్ని పరిశ్రమల నిర్వహిస్తున్నది-

(యు-పి-ఐ)



రాష్ట్రద్వితీయ పంచవర్ష ప్రణాళిక

ముసాయిదా సిద్ధం చేయబడుతున్నదని ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, మే 20

రాష్ట్ర ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ముసాయిదా సిద్ధంచేయబడుతున్నదని తాలూకా జిల్లా ప్లానింగ్ కమిటీలు ప్లానింగ్ సెక్రటేరియట్‌కు తమ సిఫారసులనందచేసినవని, ఇదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వపు వివిధ శాఖలునూ తమ శాఖా కార్యక్రమాల అందచేసినవని ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు నేడు తెలిపారు-

ప్లానింగ్ డిపార్టుమెంట్ వివిధ ప్లానులపరిశీలించిదేనిచేతికర్జీఇవ్వాలో నిర్ణయించుటకై నలుగురు ఆఫీసర్లను నియోగించినది- ఈ పని మూడు వారాలవరకు పూర్తి అయినది- జూన్ 6 వ తేదీన ప్లానింగ్ సలహాబోర్డు సమావేశంలో చిత్తుముసాయిదా ప్రణాళిక తయారు కాగలదు-

ప్లానింగ్ డిపార్టుమెంట్ బోర్డు సభ్యునకు ఈ ముసాయిదా భాగాల సర్క్యులేట్ చేస్తున్నది- రాష్ట్ర ప్లానింగ్ శాఖ మరియు ప్లానింగ్ బోర్డు సమావేశాన్ని జూన్ 25, 26 తేదీలలో జరుపుటకు ఈవరకు నిర్ణయింపబడినది- ఈ సమావేశం తర్వాత ముసాయిదా ప్రణాళికపై ప్రజాభిప్రాయం సేకరింపబడగలదు-

రాష్ట్ర ప్రభుత్వపు వివిధ శాఖలు కేంద్రప్రభుత్వపు ఆయాశాఖలతో తమ ప్రతిపాదనలు సూచి ఈ లోగా తర్పల జరుపుతవని- రాష్ట్ర డెవలప్‌మెంట్ బోర్డు జూలై ఆఖరులోనో లేక ఆగస్టు మొదట్లోనో సమావేశమైముసాయిదా ప్లానుకు తుది స్వరూపమివ్వగలదు-

(యు-పి-ఐ)

గోవా విముక్తి, ఇండియాలో లీనీకరణ తప్పదు

తప్పు పాక్ దళాలదే

యు. ఎన్. పరిశీలకుల స్పష్టీకరణ

ఢిల్లీలో అధికారికంగా తెలిపిన

న్యూఢిల్లీ, మే 20

నికోవాల్ సరిహద్దు కాల్పులపై దర్యాప్తు జరిపిన ఐక్యరాజ్యసమితి పరిశీలకులు సరిహద్దులు దాటి కాల్పులు జరిపినది పాకిస్థాన్ పోలీసులేనని భారతీయ దళాలు ఆ పని సరిహద్దు దాటనే లేదనీ తప్పు పాకిస్థానీయులదేనని స్పష్టపరిచారు పైగా పాకిస్థానీయులు పాయింటులై సరిహద్దు దాటి వచ్చి యిళాదాడిని ముందుగా అనుకొని నిర్వహించినట్లే వీరు అభిప్రాయాన్ని వెల్లడించినట్లు నేడాధికారిక వర్గాలు తెలిపాయి

పాకిస్థాన్‌ను ఇండియా నష్టపరిహారం అడుగుకున్నది తొలిగా ఈ దాడిలో నష్టపడిన వారికి రు 500 చొప్పున భారత ప్రభుత్వం ఇచ్చింది- పైనికాధికారి బుద్వార్ భార్యకుకూడా అన్నివిధాల సైనిక నిధినుండి ఆర్థిక సహాయం జరుగుతుంది

(యు- పి- ఐ)

గ్రంథాలయాలన్నీ జాతీయంచేయాలి

శ్రీ ఎన్. వి గాడ్గిల్ సూచన

పూనా, మే 20

ప్రజలకు విజ్ఞానమును విస్తృతం కల్పించగల గ్రంథాలయాలు పరైన పద్ధతులపై నిర్వహింపబడాలి కాబట్టి దేశమంతటా గ్రంథాలయాలను జాతీయం చేయవలసిందిగా శ్రీ ఎన్ వి. గాడ్గిల్ (ఎం పి) నేడు పూనానగర గ్రంథాలయం 107 వ వార్షికోత్సవంలో మాట్లాడుతూ సూచించారు అక్షరాస్యత తక్కువగా ఉన్న మన దేశంలో ప్రజలకు ఓటు హక్కునుగురించి తగినంత విజ్ఞానం అందచేయబడాలని ఆయనఅన్నారు

లైబ్రరీలకు మార్గ దర్శకంగా కేంద్ర ప్రభుత్వం ఒక శాసనంచేయాలని శ్రీ గాడ్గిల్ అన్నారు పెద్దా చిన్నా అందరి ప్రజలుగల ప్రతిపూరికి సాధారణ గ్రంథాలయం అవసరం ప్రతి 10 గ్రామాలకు కలిపి ఒక ఉన్నతస్థాయి గ్రంథాలయం ఉండాలి అలాగే ప్రతి భాషా ప్రాంతానికి తాలూకా, జిల్లా, రాష్ట్రీయ కేంద్ర గ్రంథాలయాలు ఏర్పాటు కావాలని శ్రీ గాడ్గిల్ సూచించారు. (యు. పి ఐ)

తంతి తపాలా శిక్షణ కళాశాల

త్వరలో బరోడాలో ఏర్పాటు

బరోడా, మే 20

దాదాపు 10 లక్షల ఖర్చుతో యిక్కడ ఏడాదికి 300 మంది సూపరింటెండెంటులను తయారు చేయగల తంతి తపాలా శిక్షణ కళాశాల త్వరలో ఏర్పాటు కానున్నట్లు తెలుస్తున్నది

ఇటువంటి కళాశాల ఒకటి ఇప్పుడు యు పి లోని సహరన్‌పూర్‌లో పనిచేస్తున్నది (యు-పి-ఐ)

ప్రధాని నెహ్రూ రష్యా పర్యటన

నాలుగు వారాలు సాగగలదు

కొత్తఢిల్లీ, మే 20

రష్యా పర్యటనకై జూన్ 5వ తేదీన బొంబాయినుండి బయలుదేరనున్న ప్రధానినెహ్రూ నాలుగు వారాల పాటు మనదేశం వదలి ఉండగలరు.

నెహ్రూ ఈ ప్రయాణంలో ప్రేగ్‌లో ఒకరోజుండగలరు అక్కడనుండి రష్యన్ విమానంలో మాస్కోకు వెళ్ళగలరు భారత ప్రధాని యు ఎస్ ఎస్. ఆర్.లో దాదాపు పదురోజులు ఉండగలరు

సోవియట్ ప్రభుత్వంతో సంప్రతించిన మీదట ప్రధానినెహ్రూ కార్యక్రమం నిర్ధం చేయబడుతున్నది సోవియట్ ప్రభుత్వ సహాయంతో భారత దేశములో స్థాపించబోయే ఉక్కు కర్మాగారాన్ని గూర్చి వీరు బహుశః చర్చించగలరని భావించ బడుచున్నది

సోవియట్ యూనియన్ నుండి నెహ్రూ పోలెండ్ రాజధాని వార్సాకు వెళ్ళుతారు, వార్సానుండి వియన్నాకు వెళ్ళి ఒకరోజు అక్కడనుండి యుగోస్లావియాకు వెళ్ళుతారు. యుగోస్లావియాలో వీరు ఆరు రోజులుంటారు; నెహ్రూ భారతదేశానికి తిరిగివస్తూ రోమ్‌లో ఒకరోజు కైరోలో ఇంకొకరోజు ఉంటారు

యు. పి. ఐ

దివ్యజీవన సమాజాధ్వర్యాన

నేటి సాయంత్రం రాయవరపర నరసింగరావు దేవిడీలో పితృదేవతల దినము రేపు ఆదివారం మహా పృత్యుంజయ జపము జరుగును.

ఫ్రాంక్ అంథోనీ విశ్వాసం

సందేహాలు వలదని గోవన్ క్రిస్టియన్లకు అభయహస్తం

బొంబాయి, మే 20

గోవా విముక్తి ఉద్యమాన్ని గోవన్లు ముఖ్యంగా క్రిస్టియన్లు హృదయపూర్వకంగా బలపరచవలసినదని పరిశ్యాత ఆంగ్లో ఇండియన్ నాయకుడు ఫ్రాంక్ అంథోనీ (ఎం పి) నేడు విజ్ఞప్తిచేశారు గోవా ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకేమీ భంగం ఉండదని యిరువరలో ప్రధాని నెహ్రూ కావించినప్రకటనను పేర్కొని ఆయన గోవన్లకు అభయహస్తమిచ్చారు పోర్చుగీసువారితో ఇన్నాళ్ళ సంబంధాలవల్ల ఒకవేళ గోవన్ క్రిస్టియన్లలో ఏవైనా సందేహాలేర్పడినప్పటికీ తాము విముక్తి పొందిన వెంటనే వాటిని భారత ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపి దూరముచేసుకోవచ్చునని ఫ్రాంక్ అంథోని సూచించారు

నేడు ఫ్రాంక్ అంథోనీ విలేఖరులతో మాట్లాడుతూ గోవా విముక్తి; భారతదేశములో లీనీకరణ తప్పనిసరి అని గోవా ఉద్యమానికి ప్రధాని నెహ్రూ వంటి గొప్పవ్యక్తి అండదండలు ఉండగలవనీ అన్నారు

రేపు ఇక్కడ జరుగనున్న అఖిలపక్ష గోవా విముక్తి ఉద్యమ మహాసభనుగూర్చి ప్రస్తావించి దానికధ్యక్షుడుగా నుండవలసిన పార్లమెంటరీ గోవా కమిటీ అధ్యక్షుడు ఫ్రాంక్ అంథోనీ యీ మహాసభ చరిత్రాత్మకమైనదనీ దీనితోగోవా జాతీయ వాదులకు సాయపడుతూ భారతప్రభుత్వాన్ని బలపరుస్తూ అన్ని రాజకీయపక్షాలూ ఏకోన్ముఖ కార్యక్రమానికి పూనుకోగలవనీ పేర్కొన్నారు

డా॥ లంకాసుందరం కూడా యీ విలేఖరుల గోష్ఠిలో పాల్గొని సత్యాగ్రహులజట్లు పూనాలోవల్ల పరిస్థితులు మారుతున్నాయనీ గోవా విముక్తికై రేపటి సభలో తమ చర్యలతోలేనిదిగ బడగలవనీ అన్నారు మహాసభకు రావలసిన వారంతకూడా వస్తున్నారనీ కూడా ఆయన తెలిపారు

గోవా జాతీయ కాంగ్రెస్ నాయకుడు పీటర్ ఆల్వార్స్, నుచుతిపాయి గోరేలు యీవేళ సావంత్‌వాడినుండి బెల్గాంమీదుగా రేపు ఇక్కడ జరిగే సభకు హాజరయ్యేందుకు బయలుదేరారు.

మహారాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి నెలలో గోవా సత్యాగ్రహుల జట్టును నడుపజాలానికి నేడు నిశ్చయించింది. రాజారాం పాటిల్ నాయకత్వాన జూన్ 5వ మొదటి 50 మంది జట్టు సరిహద్దులు దాటుతుంది

గోవా ప్రభుత్వానికి ఛాలెంజి

గోవా ప్రభుత్వాన్ని ఛాలెంజి చేస్తూ సత్యాగ్రహుల జట్టులను పంపుతూ ఉండడానికి పూనాలోని అఖిలపక్ష గోవావిముక్తికమిటీ నేడు తీర్మానించింది శ్రీ గోరే నాయకత్వాన మొదటి జట్టుతరంపిన దీక్షమిటీయే పోర్చుగీసు పోలీసులు అమానుష చర్యలను, కాల్పులను నేడీకమిటీ నిరసించింది బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదిర్చిన భారతీయులు యీమార్గానికి జడియబోరని ఒక తీర్మానం చేయబడింది.

అధికార వర్గాల ఆతురత

18వ తేదీన సత్యాగ్రహులపైపోర్చుగీసు పోలీసులు జరిపిన కాల్పులపై నేడు భారతీయ అధికార వర్గాలు ఆతురతను ఆందోళనను వెల్లడిస్తున్నాయి, విదేశాంగశాఖ ఇంకా కాల్పుల వివరాలకోసం వేచిఉంది

పెర్నెంవద్ద 18వ తేదీన భూమి సత్యాగ్రహం చేసిన 15 మంది వలంటీర్లలో 7 మంది నేడు ఒళ్ళంతా పెప్పులతో విడుపబడి సరిహద్దులు దాటి వచ్చారు. వారిలో కొందరు చికిత్సకై ఆసుపత్రిలోనే చేర్పబడ్డారు

శ్రీ బావట్ విడుదల

సేనాపతి బావట్‌ను పోర్చుగీసు పోలీసులు కైదునుండి విడుదల చేశారనీ ఆయన ఇండియాకు తిరిగి వస్తున్నాడనీ గోవా జాతీయ కాంగ్రెస్ ద్వారా తాజాగా తెలిసింది. వివరాలందలేదు.

శ్రీమతి గోరే నేడు సావంత్‌వాడినుండి ఒకప్రకటనచేస్తూ తనభర్త పోర్చుగీస్ దర్యకు అనందాన్ని ప్రకటించింది భారతీయులపై పోర్చుగీసు పోలీసుల అమానుషకర ప్రవర్తనను తుడిచివేయడానికి ప్రభుత్వము ప్రజలు పూనుకోవాలనీ 15 నిముషాలపాటు గోవాలో త్రివర్ణపతాకం యీ ఒక్క సారే ఎగిరిందనీ ఆమె పేర్కొన్నది

యు పి ఐ

జాగపూర్, మే 20

1955-56లో కొత్తగా 2 లక్షల ఎకరాల్లో పరివర్తించే నిమిత్తం కొంత తక్కువపైన కొంత నడుపైన రైతులకు సమ్మతిచేసేందుకై మధ్య ప్రదేశ్ ప్రభుత్వం 25 లక్షలఖర్చుతో 2 లక్షల 50 వేల మణుగుల అభివృద్ధికర పరిత్తాలను పెప్పిస్తున్నది.

యు పి ఐ

అకాలీలభాషా ఉద్యమం

పట్ల నెహ్రూ నిరసన

దేశాభ్యుదయానికి సంకుచిత తత్వాలు ఉపకరించవని ఉద్బోధ

న్యూఢిల్లీ, మే 20

భారత ప్రధాని శ్రీ నెహ్రూ యీ ఉదయం ఎ-ఐ-సి-సి మహిళా విభాగం ఆధ్వర్యాన ఏర్పాటైనకార్యకర్తల సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రజలు బ్రహ్మాండమైన సమస్యలను వదలివేసి చిన్నవాటి కోసం తగవులు పెంచుకోడంపట్ల విచారాన్ని వెలిబుచ్చారు. అకాలీ ఉద్యమాన్ని తీవ్రంగా నిరసిస్తూ ప్రజలు భాషా రాష్ట్రాలనుగూర్చి ఆలోచించరాదని కాదు అననీ కాని అకాలీల పరివర్తన దూరదృష్టిలేనిది సంకుచితమైనదిగా ఉన్నదనీ నెహ్రూ అన్నారు సమస్యలు తీరాలంటే జాగ్రత్తగా ఆలోచించాలిగాని నినాదాలు చేసి రోడీ ఇజానికి పూనుకోడం సబబు కాదంటూ భాషా సమస్యలను తీసుకొని ప్రజలుయాపే ఉద్దేశాని కాయన ఆశ్చర్యం ప్రకటించారు. అకాలీల ప్రస్తుత ప్రవర్తనవంటి ప్రవర్తన పదేళ్ళ పిల్లవాడుచూసినా తాను విచారిస్తానని ఆయన వంటప్పుడు పెద్దవారే తెలివి తక్కువలక పోవడం సహించరానిదనీ నెహ్రూ పేర్కొన్నారు

జాతినిర్మాణంలో మహిళల పాత్ర

మహిళల సమస్యలను ప్రస్తావించి ప్రధానినెహ్రూ మహిళల అభివృద్ధి జరాయిస్తే దేశప్రగతి ఉండదని అన్నారు జాతి నిర్మాణ కార్యక్రమాల్లో మహిళల సరుతరపాత్ర సక్రమంగా నిర్వహింపబడాలనీ కోరారు. ఈ మాదు సాంఘికార్థిక సమస్యలను విడదీసి చూడడం కష్టమంటూ ఆయన దేశకాల పాత్రానుగుణంగా సమాజంలో విప్లవం తీసుకురావలసిందేనన్నారు ఒకప్పుడు ఎంతో ఉపయుక్తంగా ఉన్న ఆచారాలను పట్టుకొని అతిమాత్రరాదని వాదించే సనాతనులు యీ నాటికీ కాంగ్రెస్‌లో ఉన్నారనీ వారి ఆలోచనలు దూరదృష్టిలేనివనీ నెహ్రూ తెలిపారు దేశప్రజలను చుట్టుముట్టిన దారిద్ర్యాన్ని తొలగించడానికి పంచవర్ష ప్రణాళికలు ఇతర స్కీములుఉద్దేశింపబడ్డాయని ఆయన అన్నారు.

పిల్లల పోషణ

అనేకచోట్ల నిర్లక్ష్యంగా పడివేయబడినందున అనన్యంగా పెరిగే పిల్లలను చూస్తూఉంటాను పిల్లలను సక్రమంగా విద్యాబుద్ధులుగరిపి పోషించడం ప్రధాన కర్తవ్యం వారే భావి పౌరులు వారి సక్రమ పోషణపైనే దేశభవిష్యత్తు ఆధారపడిఉంటుంది అందువల్ల అందరు పిల్లలకూ సమానావకాశాలిచ్చి వారి సౌకర్యదాయక ఏర్పాట్లు కల్గించాలి అని నెహ్రూ అన్నారు

కాంగ్రెస్‌వారి బాధ్యతలు

కాంగ్రెస్‌వారుల కార్యకలాపాలు హెచ్చాయనీ తదనుకూలంగా ప్రవర్తించి ప్రపంచ ముందంకటా ఆనంతశ్యాగ సంపన్నతవల్ల చరిత్రాత్మక పురాతన సంస్థగా పేరుగన్న కాంగ్రెస్ ప్రతిష్ఠ నిలుపవలసిందనీ ప్రధాని నెహ్రూ ఉద్బోధించారు. స్వార్థబుద్ధితో కాంగ్రెస్‌లోచేరిన అవాంఛనీయవ్యక్తులను తొలగించాలని ఆయన అన్నారు తుందికన్న సాహస్త్యాగి కొక్కువవలువ కానుంటాస్తాని నెహ్రూ పేర్కొన్నారు ప్రజలుకూడా పరిమిత మనస్తత్వాలతువదలి దేశాభివృద్ధికై ఆలోచించినపాడి దేశం పురోగమిస్తుందని ఆయన హెచ్చరించారు పెనుగడి జీర్ణపనాలను పరిత్యజించి క్రొత్తవస్త్రాలు కట్టుకోవడమే సాంఘిక కట్టుబాట్లు కూడా మార్పుకు గురౌతాయంటూ నెహ్రూ హిందూ వివాహబిల్లు ఉద్దేశాలను వివరించారు సాంఘిక ప్రగతియే దేశప్రగతిగా రూపొందగలదనీ దీనికి మహిళలపాత్ర గురుతరమైనదనీ నెహ్రూ అన్నారు కాంగ్రెస్‌లోని మహిళలు ఇంటింటికి వెళ్ళి దేశ ప్రగతికై ప్రచారం చేయాలని నెహ్రూ సూచించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఢేబర్ కూడా నేడు ప్రసంగించారు.

అకాలీ ఉద్యమం

అదుపులోకి వచ్చిందని శ్రీ సాచార్

న్యూఢిల్లీ, మే 20

పంజాబ్ ముఖ్యమంత్రి నేడు ఢిల్లీలో మాట్లాడుతూ అకాలీ ఉద్యమం యిప్పుడు అదుపుతోనికి వచ్చిందన్నారు. ఈ విషయంలో అకాలీలతో ప్రభుత్వానికి సంప్రదింపులంటూ ఉండనే ఉండవని ఆయన అన్నారు. పెప్పుసుండికూడా అకాలీలువచ్చి పంజాబ్‌లో నివాస సత్యాగ్రహంచేస్తే ప్రభుత్వం ఊరుకోదనీ పంజాబ్‌లో ఎక్కడా నినాదాలపై విషేధమే లేదనీ జిల్లా మేజిస్ట్రేటు అనుమతితో సభలు జరుపుకొని నినాదాలిచ్చు కోవచ్చుననీ ఉద్యమపు ఉద్దేశ్యపు లే నిషేధింపబడ్డాయనీ సాచార్ వివరించారు భాషారాష్ట్ర నినాదాలు మత సమావేశాల్లో అంగీకరింపబడవని ఆయన అన్నారు

అలాబాగల్ నారాయణ్ వ్యవహారాన్ని గూర్చి హైకమాండ్‌తో మాట్లాడడానికక్కడికి వచ్చిన శ్రీ సాచార్ యీ సాయంత్రం నాయకులతోకలిసి అకాలీ ఉద్యమాన్ని గూర్చి కూడా మాట్లాడారు. (యు-పి-ఐ)

అగ్నిప్రమాదంలో 5గురి సజీవదహనం

రాజకోట, మే 10

ఈ మధ్యాహ్నం లింబిడి వద్ద (ఇక్కడికి 70 మైళ్ళు) గోశాల మిల్లులో జరిగిన ఘోరమైన అగ్ని ప్రమాదంలో కనీసం 5 గురు వ్యక్తులు సజీవంగా దహనమై పోయినట్లు యిక్కడికి వార్త చేరింది.

ఈ ప్రమాదం వల్ల కొన్ని లక్షలు నష్టమైంది సాయంత్రం దీపకలివడే వరకూ మంటలు ఆరనేలేదు

హెచ్. ఎస్. సి. ఫలితాలు

29వ తేదీన ప్రకటన

హైదరాబాద్, మే 20

మార్చిఆఖరులోజరిగిన హైదరాబాద్ హయ్యర్ సెకండరీ సర్టిఫికెట్ పరీక్షాఫలితాలు స్థానిక వార్తాపత్రికలలో ఈనెల 29 వ తేదీన ప్రచురింపవేడగలవని అధికారికంగా పత్రికలింపబడినది— [యు-పి-ఐ]

ఢిల్లీకి మీనన్ తిరుగు ప్రయాణం

బహుశా ఆదివారంనాడు

పెకింగ్, మే 20

భారత ప్రతినిధి శ్రీ కృష్ణమీనన్ తో తన చర్చలు సరిగానే సాగుతున్నవనీ బహుశా యీ చర్చలు నేడులేదా రేపు పూర్తికాగలవనీ నేడు చైనా ప్రధాని చౌ ఎన్‌లై అన్నారు ఆశాభావమే అన్నిటికీ మూలం అని ఆయన అన్నారు.

విలేఖరులతో మాట్లాడుతూ మీనన్ తాను చైనా ఉపప్రధాని చెన్ యీతో ఇండియాకు ఆహ్వానించానని తెలిపారు శ్రీ మీనన్ ఒకటి రెండు రోజుల్లో ఢిల్లీకి బయలుదేరుతారు.

(యు-పి-ఐ)

కాంగ్రెసువాదుల ఖాదీ వాడకం

సేఠ్ గోవిందదాస్ విజ్ఞప్తి

జబల్‌పూర్, మే 20

మహా కోసల కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు సేఠ్ గోవిందదాస్, ఎం. పి ఒక సర్క్యులర్‌లో మునిసిపల్ కమిటీలు, కార్పొరేషన్లు జానపద సభలలోని కాంగ్రెసు సభ్యులు ఖాదీని వాడక పోవడంపై ఆందోళనను ప్రకటించారు

స్థానిక సంస్థల కాంగ్రెసువాదులందరూ పెద్దఎత్తున ఖాదీని వాడటం ప్రారంభించాలని ఆయన కోరారు.

చైనా కమ్యూనిస్టుపార్టీలో రైతులు

పారిస్, మే 20

గత సంవత్సరం చైనా కమ్యూనిస్టు పార్టీలో 700,000 రైతులు చేర్చబడినట్లు పెకింగ్ పీపుల్స్ డైలీసంపాదకీయంలో పేర్కొన్నట్లు సవ చైనా వార్తాసంస్థ ప్రకటించినది-

ఆంధ్రలో పంటల పరిస్థితి

కర్నూలు, మే 20

1- ఆంధ్రలో కొన్నిప్రాంతాలలో ఫలిస్తూ వాణిజ్య రీత్యా ముఖ్యమయిన 'జఱజా' అనే పళ్ళలో గింజుకలవి లేనివి లేక మెత్తని గింజలు కలవి అని రెండు రకాలుఉన్నాయి ఇందులో గింజలుకలవి వ్యవసాయంలో యెరిగి ఉన్న వేకాని గింజలు లేనివి మాత్రం చాల అరుదు. అయితే కడప జిల్లా కోడూరులోని ఫల పరిశోధక కేంద్రములో మెత్తనిగింజుకల రకం ఒకటి ఉంది ఈ పళ్లు సుంద్రముగా గోలీకాయలంతేసి ఉంటాయి గింజలుపండుతోపాటు తినవచ్చు. వీటిలో ఒకొక్కప్పుడు అసలు గింజలేకుండవు ఈ చెట్టు విశేషంగా పూతపూసినా కాపు మాత్రం తక్కువకాస్తుంది. దీనికి కారణము పరాగ సంపర్కానికి తగిన తనతులు లేకపోవడంఅనితేలింది అయితే ఇవి గింజుకల రకం సమీపంలోఉన్నప్పుడు ఎక్కువకాయలు కాసింది మిశ్రమ సంయోగపద్ధతిలోమేలిరకాలను సాధించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

2 జారింజ జాతిచెట్ల చీడలనివారణకు మార్గాలు కనుగొనబడినవి

3 విశాఖపట్నంజిల్లా అనకాపల్లిలోని చెరకు పరిశోధన కేంద్రములో పరిసాగులో ప్రయోగాలుజరుపబడినవి మామూలు పద్ధతిలో సాగుచేసినమళ్ళలో పైరు వాలిపోగా జపాన్ పద్ధతిలో సాగు చేసిన మళ్ళలోనది వాలి పోలేదు- పైరు వాలిపోవడమువలన గింజకొంతగాని పూర్తిగాని తప్పక ఉంటుంది

4 హెచ్చు నీటిపారుదల ద్వారా చెరకురసం సాంద్యాన్ని అభివృద్ధిచేయవచ్చునని కూడా అనకాపల్లి పరిశోధనవలన తెలిసింది- సి ఓ- 419, సి-ఓ 527, సి ఓ- 858 అనేమూడురకాలు ఈ పరిశోధనలో చేరిఉన్నాయి.

ఏకధాటిగా 4800 మైళ్ల ప్రయాణం

సిడ్నీ, మే 20

4 అమెరికా విమానాలు టోక్యోనుండి విల్లియంస్టోన్‌కు నిరాటంకంగా ప్రయాణంచేసి నూతనరికార్డును స్థాపించినవి

ఈ 4,840 మైళ్ళ ప్రయాణాన్ని ఇంతవరకు ఎవ్వరూ అత్యవసరమవకుండ కొనసాగించియుండలేదు. విమానాలకు గాలిలోనే రెండు సార్లు పెట్రోలు వేయడం జరిగింది

స్థాపితము 1920 సంవత్సరం
కుష్ఠు-బొల్లి
మరియు చర్మవ్యాధులకు గ్యారంటీ చికిత్స.
కేట్లాగు, సలహా ఉచితము,
రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు)
హెడ్డాఫీసు గోపాలపురం,
తూ గో జిల్లా
(వయా) తణుకు
బ్రాంచి 3560,కింగ్స్‌వే,సికింద్రాబాద్

సెంట్రల్ రైల్వే పోయిన రైల్వే డాక్యుమెంట్ల వివరములు

ఈ క్రింద ఉదహరింపబడిన డాక్యుమెంట్లు బాధితికి ఎదురుగా తెలుపబడిన స్టేషనులలో పోయినవని గాని లేక కనబడుటలేదని గాని తెలియవచ్చినది గనుక, అట్టివి ప్రజలెవరికైనను దొరికిన యెడల వాటిని దుర్వినియోగము చేయగూడదని ప్రజలందరికి తెలియపరచడమైనది.

(1) అమ్‌రావతి గోడౌన్ బుక్ నెం 3787, ఫోలియో నె 95, 96 రకముల యొక్క మూడు ఫాయిల్స్, (2) వాకిలిందర్ - (ఎ) సుర్సా జెలిపరి బుక్ నె. 6030, ఫోలియో నె 100 రు యొక్క అన్ని ఫాయిల్స్ (బి) బుక్ నె 6025, బిల్ మరియు డెలివరి ఆర్డర్ ఫాయిల్ ఆఫ్ ఫోలియో నె. 95, (3) కాన్పూర్:- (ఎ) కెల్విడ్జి ప్లేషుకుల వద్ద ఎడ్వైజ్ ఆఫ్ పేమెంట్ ఆఫ్ వాగన్సుల ఫారిన్/లోకల్ టారిఫ్ బుక్ నె 200, ఫోలియో నె 49 రు యొక్క ఒక ఫాయిల్, (బి) బుక్ నె 201, ఫోలియో నె 51 రు యొక్క మూడు ఫాయిల్స్ మరియు ఫోలియో నె 1 రు యొక్క ఒక ఫాయిల్ (4) సికింద్రాబాదు (యమ్ బి) లోకల్ 'పెండ్' రైల్వే రిసీట్ బుక్ ఫోలియో నె 06207 యొక్క అన్ని ఫాయిల్స్.

సంస్కృత సం॥ వైశాఖ ॥॥ దశమీ
ఉ 3 55 అమా తె 3-12 భ ప 10-9
రా వ. 9-21 మొ 10-51
సర్వత్ర

పాపి ఎవరు?

తనకంటె వృద్ధులకు, తన తోడివారికి సేవ చేయక, వారికి తిండి బెట్టక, తాను మాత్రము భోజనముచేసే మనిషి మహాపాపి. వేదములు, మనుస్మృతి, భగవద్గీత దీనినే ఘోషిస్తున్నవి. వల్లె వల్లె తిరిగి దీనినే జనానికి నేను వినిపిస్తున్నాను.

ఇంతటి కఠిన శాపమెవరియ్యగలరు? చైనా, రష్యా తత్వాలలో ఇట్టి శాపం వున్నదా?

పరిశ్రమ చేయనివానికి భుజించే అధికారము లేదు భారతదేశపు ఈ ధర్మాన్ని ప్రజలకు నేను వినిపిస్తున్నాను.

—వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 4280
1955 మే 21
శనివారము

గోవా సమస్య: ప్రభుత్వ వైఖరి

గోవామొదలగు పోర్చుగీస్ స్థావరాల విముక్తికై అక్కడి ప్రజలు జరుపుతున్న శాంతియుతమైన సత్యాగ్రహాన్ని పోర్చుగీస్ ప్రభుత్వం తమ ఇనుపహస్తాలచే అణదివేస్తున్నది. ఈ స్థావరాల విముక్తి ఉద్యమానికై భారతీయులు మరియు ఇక్కడి రాజకీయపక్షాలు సహాయసహకారముల ఇస్తున్నప్పటికి ఇవి నిర్వహించుచున్న పాత్ర ఇంకా చాలినంతగా లేదు. భారతీయులు, భారత ప్రభుత్వము ఈ సమస్యపట్ల ఎక్కువ శ్రద్ధ కనపరచినచో కాని సత్ఫలితాలు కలుగనేరవు.

ఈ విదేశి స్థావరముల విముక్తి ఉద్యమాన్ని తీవ్రతరం చేయుటకై మహారాష్ట్ర పి, ఎస్. పి, నాయకుడు శ్రీ ఎస్. జి గోరే, సేనాపతి బాపట్ మరికొందరు సత్యాగ్రహపు జట్టులో గోవా భూభాగంలో ఇటీవల ప్రవేశించగా వారిపై పోర్చుగీస్ పోలీసులు కడు అమానుషంగా ప్రవర్తించారని, శ్రీ గోరే నెత్తురు కక్కుకొని పడిపోయినారని, మరికొరికి ప్రక్క ఎముకలు విరిగినవని అధికారమైక వార్తలు సూచింపుచున్నవి శాంతియుతమైన ఈ సత్యాగ్రహపు జట్టుపై జరిపిన పోలీస్ కాల్పుల వివరాలగూర్చి నివేదికను అందచేయవలసినదిగా భారత ప్రభుత్వము గోవాలోని తనప్రతినిధి ద్వారా తెప్పించుచున్నది

శాంతియుతముగా ప్రవేశించిన సత్యాగ్రహులపై పోలీస్ కాల్పులు, లాఠీ ప్రయోగాల అవసరం కానరాదు

పోర్చుగీస్ ప్రభుత్వ అమానుష వైఖరి భారతీయులలో ఉద్రేకాలు హెచ్చుటకు తీవ్ర పరిణామాలకు దారితీయుచున్నది భారతప్రభుత్వం ఈవరకు ఎన్నిమారులు హెచ్చరించినను ఆక్షేపణల తెలిపినను పోర్చుగీసు ప్రభుత్వవైఖరిలో యెట్టి మార్పులు కానరాకపోవుట వల్ల తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వము ఇతరచర్యల తీసుకొనవలసిన అవసరం ఏర్పడుచున్నది.

పి. ఎస్. పి. గోవా పై పోలీసు చర్యను జరుప వలసినదిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ 22 వ తేదీన ఢిల్లీలో ప్రదర్శనల ఏర్పాటు చేయుచున్నది ఈ సమస్య యొక్క పరిణామాల విచారించుటకు పార్లమెంటుసభ్యుల అఖిల పక్ష కమిటీ ఏర్పడినది. గోవా సమస్యపై రోజు రోజుకూ ప్రజల ఆసక్తి అధికమవుతుండటం సహజము. పోర్చుగీసు ప్రభుత్వ దమననీతి గోవాపై భారత ప్రభుత్వం పోలీసుచర్యను తీసుకోనేలా ప్రజలు ఒత్తిడి చేయుటకు తోడ్పడుచున్నది. ఇప్పటివరకు శాంతి వచనాలు ఆక్షేపణల ప్రదర్శనవల్ల లాభము కలుగుట లేదనియే ఋజువగుచున్నది.

గోవా విముక్తి ఉద్యమంలో పి. ఎస్. పి. తదితర రాజకీయ పక్షాలు పాల్గొనుట ప్రజలకు మార్గదర్శిత్వం వహించుటవల్ల ఈ ఉద్యమ స్వరూపం మారిపోయి ప్రాధాన్యం హెచ్చినది. భారతీయులు అధిక సంఖ్యలో గోవా విముక్తి ఉద్యమంలో పాల్గొనినచో ప్రభుత్వం ఈ సమస్యపట్ల తన దృష్టిని కేంద్రీకరించి తీవ్ర చర్యల తీసుకొనుట ద్వారా సత్వరపరిష్కారాన్ని సాధించునటులచేయగలరు. పోర్చుగీస్ అధికారుల హింసా చర్యలు అంతర్జాతీయంగా దాని గౌరవ ప్రతిష్టలకు నష్టకరంగాను, ఇతర రాజ్యాల సానుభూతిని కోల్పోవునటులను చేయగలవు.

గోవా మొదలగు పోర్చుగీస్ స్థావరాలు నిస్సందేహముగా మన మాతృదేశంలోని భాగాలు. పోర్చుగీస్ అధికారులకు వానిని పరిపాలించే హక్కు ఏమాత్రంలేదు పోర్చుగీస్ ప్రభుత్వం నైతికంగా తన బలాన్ని కోల్పోయి ప్రజా ఉద్యమాన్ని అణచుటకు తీవ్రమైన రాక్షసచర్యల అవలంబిస్తున్నది. లోటి సోదరులగు గోవాల స్వాతంత్ర్య పోరాటములో భారతీయులు భాగస్వాములై విజయాన్ని సాధించుటకు తోడ్పడినచో దేశ స్వాతంత్ర్యానికి సమగ్రత సిద్ధింపగలదు. ఈ విదేశీస్థావరముల ఉనికి మన స్వాతంత్ర్యానికి, రాజకీయ సంఘటితత్వానికి ఒక సవాల్ గా గ్రహింపవలెను.

డాక్టర్ ఎస్. భగవంతం

హయిద్రాబాద్, మే 21

ఉస్మానియా విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షుడు డా॥ ఎస్ భగవంతం గారికి రెండు సంవత్సరాలు సర్వీసు పొడిగింపబడింది

వీరి మూడుసంవత్సరాల ఉద్యోగ పరిమితి ఆగస్టుతో పూర్తి అవుతున్నది [యు పి. ఐ]

పెండ్లిండ్లవల్ల ప్రాజక్టుపని నష్టం

ఇండోర్, మే 20

మధ్యభారత్‌లో విపరీతంగా జరుగుచున్న పెండ్లిండ్లు చంబల్ ప్రాజక్టులో పనిని నిరోధించినవి పనివారలలో 40 శతకత రెండువారాలలో పనిలోనికి రాలేదు

అభివృద్ధి మంత్రి శ్రీ వి వి కోకజే ఈ విషయాన్ని పెల్లడిస్తూ గత వారంలో ఒక్క ఇండోర్ జిల్లాలోనే వెయ్యి వివాహాలు జరిగినవని అన్నారు

ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హతలు

పరిశీలక సంఘంవారి ప్రశ్నావళి

న్యూఢిల్లీ, మే 20

ప్రభుత్వోద్యోగాలకు విశ్వవిద్యాలయ డిగ్రీ అవశ్యకతనుగూర్చి తమ అభిప్రాయాలను తెలియజేయుమని డా॥ ఎ రామస్వామి మొదలియార్ అధ్యక్షతను, భారతప్రభుత్వం ఇటీవల నియమించిన ప్రభుత్వోద్యోగాల అర్హతా నిర్ణయ సంఘం, వ్యక్తులనూ, సంస్థలనూకోరింది

ప్రభుత్వోద్యోగాలలో నియామకానికి ఏ ఏ స్థాయిలలో విశ్వ విద్యాలయ డిగ్రీలు అవసరమో అభ్యర్థుల అర్హతానర్హతలను నిష్పక్షపాతంగా నిర్ణయించడానికి విరకమయిన పరీక్షల నేర్పాటుచేయాలో వ్యాఖ్యలతోపాటు తన ప్రశ్నావళిలో ఉంది.

ఈవిషయాలలో ఆసక్తిగల్గినవ్యక్తులకూ సంస్థలకూ ఈ ప్రశ్నావళిప్రతులు అందని పక్షంలో ఈసంఘంలో సభ్యుడూ- కార్యదర్శి అయిన శ్రీ ఆర్ పి దత్‌కు వ్రాసి తెప్పించుకోవచ్చును అయిన చిరునామా -

శ్రీ ఆర్ పి. దత్, జాయింట్ సెక్రెటరీ, దేశ వ్యవహార మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ

ఈప్రశ్నావళికి జవాబులు కూడా అయనకే పంపవచ్చు.

జూన్ 20 న సంపూర్ణ సూర్యగ్రహణం

న్యూఢిల్లీ, మే 20

గత 1250 సంవత్సరాలుగా ఎన్నడూ సంభవించని పరిపూర్ణ సూర్యగ్రహణం జూన్ 20 వ తేదీన ఏర్పడుతున్నందున పరిశీలనకు భారత శాస్త్రవేత్తలబృందాలు సింహళానికి బయలుదేరివెళ్ళింది.

సింహళంలో 5 నిముషాలు, ఫిలిప్పైన్సులో 7 నిముషాలు 3 సెకన్లు యీ సూర్యగ్రహణం కనిపిస్తుంది. ఇది అండమాన్ ద్వీపాలు, బర్మా, థాయిలాండ్ వియత్‌నాంలలో కూడా గమనించబడుతుంది.

గత 1250 సంవత్సరాలలోనూ సంభవించియుండని ఈ పరిపూర్ణ సూర్యగ్రహణం సోలార్ ఫిజిక్సుపై విస్తృత పరిశీలన జరపడానికి మంచి అవకాశమిస్తున్నది. శాస్త్రజ్ఞులు కొలంబోలోతమఅనుభవాలన్ని పూర్తిగా వినియోగించుకొంటారు

అబ్జర్వేటరీ డిప్యూటీ డైరెక్టర్ డా॥ ఎ కె. దాస్ నాయకత్వంలో ఒక శాస్త్రజ్ఞుల జట్టు యిప్పటికే కొలంబో చేరుకొంది రెండవజట్టు వచ్చి త్వరలో వారిని కలుస్తున్నది.

డా॥ దాస్ ప్రధానఅధికారిగానున్న కోడైనాల్ అబ్జర్వేటరీ ఈసందర్భములో ప్రత్యేకంగా ఒక రేడియో-టెలిస్కోప్‌ను నిర్మించినది. కొలంబోకు 130 మైళ్ళ దూరంలో గల హింగూరాగోడువద్ద ఒక పరిశోధనాగారాన్ని నెలకొల్పి భారతదేశంనుండి అవసరమైనపరికరాల్ని తరలిస్తున్నారు

సిర్పూరు కార్మికుల వివాదం

హైద్రాబాద్, మే 20

సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్ యజమానులకు, కార్మికులకు మధ్య ఒక పారిశ్రామిక వివాదం ఏర్పడింది కాబట్టి ఆ వివాదాన్ని ఈక్రింది ఆర్బిట్రేషనులపై విచారణ చేయుటకు న్యాయస్థానానికప్పగించడానికి రాజప్రముఖ్ ఉత్తర్వు చేశారు

అ. 1953 54 సంవత్సరానికి బోనసుయివ్వరుని కార్మికులు కోరడము సమంజసమేనా?

ఆ సమంజసమైనట్యయితే బోనసు ఎంతఇవ్వాలి,, సమైనట్యయితే బోనసు

ధేబర్ కేరళ పర్యటన సమాప్తి

త్రివేంద్రం, మే 20

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు ఎన్ ధేబర్ తిరువాన్కూర్ కొచ్చిన్ రాష్ట్రంలో నాలుగురోజుల పర్యటనను ముగించుకొని త్రివేంద్రం నుండి వెళ్ళారు

ఇక్కడినుండి బయలుదేరేముందు పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ తనరాష్ట్ర పర్యటనా సమయం కాంగ్రెస్ కార్యకర్తలతో పాత్రను కలిగించుకొని రాష్ట్రప్రజల సామాన్యపరిస్థితిని చూడటమని అన్నారు

ముఖ్యమంత్రి శ్రీ గోవిందమీనన్ పి. సి సి అధ్యక్షుడు శ్రీ ఎ పి ఉదయభానుకూడ పత్రికావిలేఖరుల సమావేశానికి హాజరైనారు.

భూసంస్కరణలక్రింద చెల్లించేనష్ట పరిమాణంవిషయం ప్రశ్నించగా భూమి మార్కెటు విలువ సామాన్యంగా లేదన్నారు. మార్కెటుధర డిమాండు సరఫరాలపై ఆధారపడియుంటుంది భూమిపై డిమాండు ఎక్కువగావుంది. సరఫరా పరిమితంగావుంది అందువలన మార్కెటుధర సామాన్యంగావుంది" అని శ్రీధేబర్ అన్నారు

శ్రీ ధేబర్ కమ్యూనిజం మతతత్వాలను ప్రస్తావించి అవి సమాజానికి ప్రమాదకరమని అందువలనఎంతగా ప్రమాదకరమో పేర్కొన అవసరం లేదని అన్నారు.

కమ్యూనిస్టుపార్టీవిధానం భారతదేశపరిస్థితులకు తగనందున అది ఇండియాలో అభివృద్ధిచెందే అవకాశము లేదని ఆయనఅన్నారు "మనసమస్యలు రష్యా చైనాలలోనున్న సమస్యలకంటె విభిన్నమైనవి" అని ఆయన అన్నారు.

ఇంతకు ముందు కాంగ్రెస్ అధ్యక్షుడు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశములో ప్రసంగిస్తూ గ్రామ మరియు చిన్నమొత్తపు పరిశ్రమల అభివృద్ధి అవసరాన్ని వివరించారు. అని చాలమందికి పని కల్పించగలవన్నారు

త్వరలో గ్రామ మరియు చిన్నపరిశ్రమల విషయాన్ని చర్చించడానికి ఢిల్లీలో ఒక సమావేశం జరుగునని ఆయన ప్రకటించారు

ఒరిస్సా ముఖ్యమంత్రి పదవీత్యాగం

భూదాన ఉద్యమంలో పాల్గొనుటకై

విజయవాడ, మే 20

ఒరిస్సా ముఖ్యమంత్రి నవకృష్ణ చౌదరి భూదానఉద్యమంలో పాల్గొనుటకై త్వరలో తమపదవికి రాజీనామా ఇవ్వనున్నారు.

ఆంధ్రలో భూదానఉద్యమమునకు ఇక్కడ చార్జీగాఉన్న గాంధీ ఆశ్రమ శ్రీ పరీఖర్‌జీ ఈ సమాచారాన్ని పెల్లడిచేశాడు

శ్రీమతి చౌదరిగూడా భర్తతో పాటు ఈఉద్యమంలో పాల్గొనగలదు కాంగ్రెసు హైకమాండ్ కూడా వీరు ముఖ్యమంత్రిత్వ బాధ్యతను వదలుకొనుటకై అంగీకరించినదని ప్రభాకర్‌జీ తెలిపాడు

పూరీలో జరిగిన సర్వోదయ మహాసభ తరువాత భూదాన ఉద్యమం ప్రాధాన్యత హెచ్చినదని ప్రభాకర్‌జీ తెలిపాడు. ఆర్థిక అసమానతాల తొలగించుటకు స్వేచ్ఛారసమాజాన్ని నిర్మించుటకు అహింసాయితరమయిన ఈ పోరాటం ఎంతో ఉపయుక్తమైనది.

ఈ ఉద్యమంక్రింద భూములపేరింది సాంఘిక ఆర్థికసమానత్వాన్ని సాధించుటకు ఒక చిహ్నంమాత్రమే- ప్రతిఒక్కరికి పనికల్పించుటకు భూములసంపువరం చేయడమే ఈ ఉద్యమ ఆశయం. ప్రజలలో జాగృతిని కలిగించి వారి బలాన్ని సంపాదించుటవల్లనే ఇది విజయవంతం కాగలదు-

శ్రీ ప్రభాకరజీ ఆంధ్రలోని అన్ని రాజకీయ పక్షాలు భూదానోద్యమమునకు సహకారాన్ని ఇవ్వగలరని ఆశించారు-

వచ్చే సర్వోదయ సమ్మేళనం ఆంధ్రలో జరుగగలదని తేదీ జరుగు స్థలం ఆతర్వాత ప్రకటింపబడగలదని సూచించారు-

రేపటినుండి పదుకుటలో ఆంధ్రలోని భూదాన సర్వోదయ కార్యకర్తలు మూడురోజులపాటు సమావేశం కానున్నారు. అఖిల భారత సర్వసేవాసంఘ కార్యదర్శి వల్లభస్వామి ఈ సమావేశాలకు హాజరయి భూదాన ఉద్యమ ఆశయాన్ని వివరిస్తారు-

28 గంటల ప్రయాణం

అస్టిన్ (టెక్సాస్) మే 20

టెక్సాస్, రాష్ట్ర సెనేటర్ కిల్గోర్ కార్బన్ ఒక ప్రకటనలో 28 గంటల 15 నిమిషాల నేత్రప్రవంగించి కొత్త రికార్డును స్థాపించాడు

ఇంతకుముందు మార్చి 31వ తేదీన సోదరసెనేటర్ లేయిన్ కిల్గోర్ 9 నిముషాలు ఎక్కువ మాట్లాడి కార్బన్ క్రొత్త రికార్డును స్థాపించాడు

రాకుమారులకు నిజాం హెచ్చరిక

వినోద క్రీడలకై అధికంగా వ్యయపరుస్తున్నందుకు

హైద్రాబాద్, మే 20

హైద్రాబాద్ రాజప్రముఖ్ నిజాం తన ఇరువురు కుమారులు బెరార్ యువరాజు మరియు జాలాహాన్‌ప్రిన్స్ మోజాంజా బహద్దర్‌కు నేడు ఇంతకు హెచ్చరికను చేశాడు-

నిజాంస్థానాక ఉర్దూ దినపత్రిక ఒకదానిలో తన కుమారులకు ఒక హెచ్చరికనుచేస్తూ కొన్ని సంవత్సరాలనుండి వీరు గడుపుకున్న జీవనం వారి యవ్వనదశకు చిహ్నంగా ఉన్నదని బెరార్ యువరాజు, [పెద్దకుమారుడు] తనపూర్వ జీవితాన్ని సవరించుకొనుటకు హామీ ఇచ్చి ఒక సంవత్సరము నుండి మార్పుచెందిన రెండవ కుమారుని వైఖరి యథాతథంగానేఉన్నదనీ అందు ఏమీ మార్పు కానరావడంలేదని తెలిపారు-

ఇరాక్‌కు వెళ్ళివచ్చిన ధర్మాజీ తన జీవన విధానాన్ని పూర్తిగామార్చి వేసికొన్నటుల నిజాం రెండవ కుమారుడు తనకు లేఖను వ్రాసినాగాని ఫలితంలో మార్పు కాన్పించడం లేదని నిజాం తెలిపారు- నూతన సంవత్సరాదినాడు నవాబ్ మోజ్జంజా ఒక్కరాత్రి వినోదజీవితానికై రు- 18 వేల వెచ్చించాడు- ఈ సందర్భంలో ఫాన్సీడ్రెస్ ఏర్పాటుచేయబడి పిలిపించిన అతిథులందరు పై రెట్‌ల డ్రెస్ ధరించవలసినదిగా కోరబడినారు- ప్రస్తుతపు ఈ తన స్థితికి ఈ విధముగా ప్రవర్తించుట అక్షేపణీయమైనది-

ప్రజలు రాకుమారుల ఇట్టి ప్రవర్తనపై మేలుపేసి చూపిస్తున్నారు- వీరు ఇప్పుడు చిన్న పిల్లలుకాదు- పెద్దవారినారు- వీరు తండ్రులమనాన- ప్రతిసంవత్సరం మోజ్జంజా ఇరాక్‌కు వెళ్ళడం కానందుకుంటేసు- ఇప్పటి వరకే ఇరకు రెండుసార్లు ఇరాక్‌కు వెళ్ళివచ్చారు- ఇరాక్‌కుఅదులు ఇరకు ఉన్నాకు వెళ్ళడం మంచిది కాగలదు- [ఎ-ఎన్-ఎన్-]

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

మే 22, 23 తేదీలలో నిజాంబాద్‌లో

నిజామాబాద్, మే 20

జిల్లాకాంగ్రెస్ కార్యకర్తల సమావేశం మే 22, 23 తేదీలలో పి సి సి. అధ్యక్షులు శ్రీ కె వి. నరసింగరావుగారి అధ్యక్షతలో జరుగుతుంది విద్యాశాఖామంత్రి శ్రీ గోపాల్ రావు ఎల్లోజీ, వ్యవసాయశాఖామంత్రి డా॥ఎం చెన్నారెడ్డి, బండిట్ నరేంద్రజీ, ఎం. ఎల్. ఏ ఈ చర్చలలో పాల్గొంటారు

పట్టణ కాంగ్రెస్‌కమిటీ ఈ సమావేశవిజయానికిగనుఏర్పాటుచేస్తున్నది

జునాగఢ్‌లో అధిక ఉష్ణోగ్రత

జునాగఢ్, మే 20

గడచిన ముప్పదినంవత్సరాలకన్నా ఈవంవత్సరం ఇక్కడ ఉష్ణోగ్రత ఈ వేసవిలో అత్యధికంగా ఉన్నది- నిన్న మధ్యాహ్నం ఉష్ణోగ్రత 118 ఫారెన్‌హీట్‌కుఅందుకొన్నది

ఉదయం 11 గంటలతర్వాత అధిక వేడిమివల్ల ప్రజలు వీధులలో తిరుగుట లేదు- వ్యాపారమంతా స్థంభించి వీధులన్నిసామాన్యంగా కాన్పిస్తున్నవి కొందరికి ఎండదెబ్బతాకినది రాత్రి గూడా వేడిమి తగుటలేదు-

(యు-పి ఐ)

ఆంధ్ర రాష్ట్రంలో ఆహార పరిస్థితి

కర్నూలు, మే 20

గతపక్షం మొదటివారంలోవిశాఖపట్నం అనంతపురంజిల్లాలలోస్వల్పంగా వర్షం పుంది. మిగిలిన జిల్లాలలోఅసలు లేదు. రాండవవారంలో పశ్చిమ గోదావరి, అనంతపురం, నెల్లూరు, తూర్పు గోదావరి (కోస్తా) జిల్లాలలో అసలు లేదు. తూర్పు గోదావరి [ఏజన్సీ]లో పరిమితంగా పుంది

నీటి సరఫరా కృష్ణాజిల్లా- నూజివీడు బాలూకాలో కొన్ని సాగునీటి చెరువులలోతప్ప సరిపడపుంది

కర్నూలుజిల్లా - కొన్ని చెరువులలో సాగు ప్రయోజనాలకు సరిపడలేదు

అనంతపురం జిల్లా- కాలభాగం చెరువులు యెండిపోయాయి కొన్నిటిలో సాగు ప్రయోజనాలకు సరిపడనీరులేదు బావులలో సాగుప్రయోజనాలకు సరిపడలేదు

కడపజిల్లా - పులివెందుల, జమ్మలమడుగు తాలూకాలోను, కమలాపురం సబ్- తాలూకాలోనుగల చెరువులు యెండిపోయాయి బద్వేలు తాలూకాలో చెరువులలో రెండున్నర నెలలకు సరిపడ నీరు పుంది మిగిలిన తాలూకాలలో చెరువులో 10రోజులకుండి ఒకనెలకు సరిపడ నీరుపుంది.

చిత్తూరుజిల్లా - కొన్నిచెరువులో మాత్రమే ఒకనెల, అంతకులోపుకాలానికి సాగు ప్రయోజనాలకు సరిపడ నీరు పుంది. సాగు నీటి బావులలో సరిపడ నీరుపుంది

పైరుచేలు రాష్ట్రం మొత్తంమీదా బాగాకే పున్నాయి.

నూర్పిళ్ళు - వరి - అనంతపురం, కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాలలో నూర్పిళ్ళు జరిగిన మేర పరిమితంగా పుంది. రాలుబడి బాగానేవుంది.

జొన్న - నూర్పిళ్ళు జరిగినమేర అనంతపురం, చిత్తూరు జిల్లాలలోస్వల్పంగా పుంది నెల్లూరు జిల్లాలో పరిమితంగా పుంది రాలుబడి నెల్లూరు జిల్లాలో బాగానేవుంది మిగిలినకొన్ని జిల్లాలలోను చాల తక్కువ

సాగి -విశాఖపట్నం,అనంతపురం, కడప జిల్లాలలో నూర్పిళ్ళు జరిగిన మేర తక్కువరాలుబడి బాగానేవుంది

వ్యవసాయ శాఖా కార్యదర్శుల సమావేశం

మే 26 నుండి 28 వరకు ఢిల్లీలో

న్యూఢిల్లీ, మే 20

27 రాష్ట్రాల వ్యవసాయ శాఖల కార్యదర్శుల మూడురోజులసమావేశం మే 26 వతేదీనుండి న్యూఢిల్లీలో జరుగుతుంది ద్వితీయ పంచవర్షప్రణాళికలో వ్యవసాయాభివృద్ధికి రు 650కోట్లతో నిర్వాటుచేసే కార్యక్రమ వివరాలు చర్చించబడును

కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రాంశపు కార్యదర్శి శ్రీ పి- ఎస్- థాపర్ అధ్యక్షతలోజరిగే ఈ సమావేశం మే 26 నుండి 28 వరకు జరుగుతుంది

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని వ్యవసాయాభివృద్ధి ఖర్చులో రు 43 కోట్లు ప్రత్యక్షంగా కేంద్రంచే ఖర్చు చేయబడునని, రు- 558కోట్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమష్టి ఖర్చుతో ప్రాజక్టులకు ఖర్చుచేయబడునని తెలుస్తున్నది-

'ప్రతిరాష్ట్రంలోన పరిస్థితులకు అనుగుణంగా కాకుండ ఎన్ని ప్రాజక్టులకు అనులజపేదీ రాష్ట్రాలు ఈసమావేశంలో తెలుపగా కేంద్రప్రభుత్వం అవసరమైన మార్పులు చేస్తుంది- వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన ప్రణాళికలు పరిశీలించబడును- పశుసంరక్షణ, అడవులు, ఫిషరీస్, మార్కెటింగ్ శాఖాధికారులు కూడ ఈ సమావేశంలో పాల్గొంటారు-

డాక్టర్ రాజేంద్ర ప్రసాద్

హయిద్రాబాద్, మే 20

జూన్ 10 వ తేదీ తర్వాత భారత రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ హయిద్రాబాద్‌కు వస్తున్నారు వీరు ఇంకా హయిద్రాబాద్‌లో ఎన్నాళ్ళుండేది, ఇక్కడి కార్యక్రమం నిర్ణయింపబడలేదు

లేఖిణి

ప్రభుత్వ ఉద్యోగాలు

అయ్యా!

హయిద్రాబాదురాష్ట్రంలో పోలీసుశాఖలో ఉద్యోగాల విషయంలో రాష్ట్రవాసులకు అన్యాయం జరుగుతున్న విషయంనస్వవిదితం అన్ని ప్రభుత్వశాఖలలో తగిన అర్హతలు ఇక్కడివారికి ఉన్నా రాష్ట్రేతరులను నియమించడం జరిగింది. ఎన్నికల తర్వాత ప్రజాప్రభుత్వం ఏర్పడినతర్వాతకూడా ప్రజాహితం కూలు ఈ విషయంలో శ్రద్ధ వహించటంలేదు

ముల్కీఉద్యమం జయప్రదమైన తర్వాత కొన్నాళ్ళు శాంతిగా ముల్కీ నిబంధనలను కఠినంగా పాటించినప్పటికీ క్రైస్తవారిని వివిధశాఖలలో నియమించడంజట్టుకు అంతులేదు. స్థానికులకు ఆయాఉద్యోగాలకు తగినయోగ్యతలు, అర్హతలుఉన్నా అధికారుల పక్షపాతవైఖరివల్ల ఏదో సాకుతోక్రైస్తవారికి అవకాశాలుయివ్వబడుతున్నవి. ఈ తీరుగా ప్రశాంతియులకు అన్యాయం జరుగడం ఒక్క హయిద్రాబాదులో తప్ప మరేరాష్ట్రంలోలేదు గట్టిగా చెప్పవచ్చును ముఖ్యంగా కొన్ని ముఖ్యమంత్రిగారి శాఖలలో ఇది విపరీతముగాఉన్నది వయస్సు అర్హతలేని వారికికూడా ముఖ్యమంత్రిగారు మినహాయింపుయిచ్చి వారిని ఉద్యోగాలలో ప్రవేశపెట్టుతున్నారని తెలుస్తున్నది. ఈ విషయములో ప్రభుత్వము తగు జాగ్రత్తవహించి స్థానికులకు అన్యాయంజరుగకుండా చూడాలని మనవి.

ఇట్లు

17-5-55 బి. చలపతిరావు

మధిర తాలూకా

రష్యన్లచే భారతీయ భాషాధ్యయనం

శ్రీమతి జాన్సన్ ఫుబ్జీ వివరణ

హయిద్రాబాద్, మే 20

"రష్యా విద్యార్థులు భారతీయ భాషలపై చాలశ్రద్ధ కనబరుస్తున్నారు చాలమంది రష్యన్‌లు తమిళం, తెలుగు, బంగాలీలాంటి భారతీయ భాషల్ని అభ్యసిస్తున్నారు" అనియిటీవల రష్యాలోపర్యటించివచ్చిన శ్రీమతి జాన్సన్‌ఫుబ్జీ పేర్కొన్నది-

రష్యా విద్యార్థులకు భారతీయ వ్యవహారాలు, విద్యార్థుల జీవితం నుంచి బాగా తెలియునని ఆమెఅన్నది. రష్యాలో ఉన్నతవిద్యకు చాలతెలివైనవారే ఎన్నుకోబడతారన్నది-

నాల్గుఅగ్రరాజ్యాల సమావేశం

స్విట్జర్లాండ్ లేకశాన్‌ఫ్రాన్సిస్‌కోలో జరుగాలని సూచనలు

[వాషింగ్టన్, మే 20

యు- ఎస్- ప్రభుత్వం ఉన్నత స్థాయిలో నాలుగు అగ్రరాజ్యాల సమావేశాన్ని బోలీవియాలోని ఏదైనా ఒక తటస్థదేశంలో జరుపుటకు ఇష్టపడుతున్నదని స్టేట్ డిపార్టుమెంట్ ప్రతినిధి ఒకరు తెలుపుతున్నారు- ఈ అధికారి తటస్థదేశంగా ఈసమావేశాన్ని జరుపుటకు స్విట్జర్‌లాండ్ అనుకూలమైనదిగా పేర్కొన్నాడు-

ఫ్రాన్స్ పూర్వాధ్యక్షులు ఎమ్- విన్‌సెంట్ ఔరియల్ రాయబారులలోగా శాన్‌ఫ్రాన్సిస్‌కోలో నాలుగు అగ్రరా

వాడేయ్యవ్యాపారరేటు

సుబ్బాబుచ్చయ్యగారి
లంకాపేశం కమీషన్ ఏజంటు
(కల్లాడుకేట్లు)

హయిద్రాబాద్ 20-5-1955

120 శేర్ల వల్లా ఒక్కంటికి

కమలు	175-0-0 190-0-0
పెనశ్శ	25-0-0 25-8 0
దొడ్డుబియ్యం	35-4-0 36-0-0
నెంబర్లు	33-8-0 35-0-0
సాంబర్లు కొత్తది	38-8-0 42-0 0
సాంబర్లు	45-0-0 46-0 0
మోళలు	18-0-0 22 0-0
గొట్టిబియ్యం	26-0-0 33-8-0
కందులాపెద్దది	26-0-0 28 8 0
కందులు చిన్నవి	24-8 0 27-8-0
మినుములు	33-0-0 33-0 0
లంకలు	19-0-0 19-8-0
పెసలు	22-4-0 22 8-0
ఆలవలు	15-0-0 15-8-0
పెల్లం	23-0-0 30-0-0
పెల్లకొన్నలు	17-8-0 20-0-0
మీరపకాయలు	90-0-0 125-0-0
ఉల్లిగడ్డ కొత్తది	5-8-0 5-12 0
చింతపండు	21-0-0 30-0-0
కుసుములు	22-0-0 24-8 0
పెల్లనువ్వులు	48-0-0 61-0-0
ఇలుతిపలుకచిన్నది (నం॥13)	32-8-0
తోధనశక్కది (నం॥13)	88 0-0
ఆముదాలు	24-0-0 25-0-0
పెద్దకందిపప్పు	34-8-0 35 0-0
చిన్నకందిపప్పు	30-0-0 31-0-0
శనగపప్పు	28-8-0 29-0-0
పెసరపప్పు	37 0-0 38-0-0
మినుపపప్పు	52-0-0 54-0-0
లంకసింది	27-0-0

16 శేర్ల మణుము

ధనియాలు	6-8-0 8-4 0
మెంతులు	8-0-0 8-4-0
వోము	3-8-0 4-0-0

12 శేర్ల మణుము

అల్లం	7-8-0 8-0-0
యెల్లిగడ్డ	1 4 0 4 0-0
పల్కుమూన	9-5-0

40 శేర్ల మణుము

నెయ్యి	95 0-0 100 0-0

ఈ వ్రకాశము ఈ రోజు అయిన ధరలు వాయించినాము. గిట్టిన నరు సంతలు పంపవచ్చును, తెప్పించుకో వచ్చును

లారీ బోల్తాపడి డ్రైవరు మరణం

నిజామాబాద్, మే 20

ఇక్కడనుచేరిన సమాచారం ప్రకారం మే 11 వ తేదీన ఒకలారీ బోధన దగ్గర బోల్తా పడటంవలన డ్రైవరు చనిపోవడం జరిముగ్గురు గాయపడటంజరిగింది

హైదరాబాద్ బ్రిగేడ్‌కు చెందిన ఈ లారీ అగ్నిప్రమాదం జరుగగా మంటలార్పడానికి అక్కడికి వెడుతుండగా ఈ ప్రమాదం జరిగింది. గాయపడినవారు ఆసుపత్రిలో చేర్చబడినారు

కుటుంబపథకం

శ్రీ ఎ. బి. మెట్టి ప్రసంగం

ఉదకమండలం, మే 20

భారత వైద్యమండలి నీలగిరిశాఖ సమావేశంలో ప్రజారోగ్యశాఖామంత్రి శ్రీ ఎ బి మెట్టి ప్రసంగిస్తూ భారత దేశజనాభాసమస్యను జాతీయఆరోగ్య దృష్ట్యాచేగాక, జాతీయ ఆర్థిక వ్యవస్థదృష్ట్యాకూడ పరిశీలించాలని అన్నారు. వైద్యఅధికారులు ఈ సమస్యలపై మరింత శ్రద్ధ చేయాలన్నారు ప్లానింగ్ కమీషన్ వారు కుటుంబ పథకం యొక్క ప్రాముఖ్యాన్ని గుర్తించినది. దానిని ప్రచారంచేయడానికిగాను రాష్ట్రప్రభుత్వాలకు కేంద్ర ఆరోగ్య శాఖనహాయాన్ని చేసున్నది ముద్రాసు నగరంలోను, జిల్లా కేంద్రాలలోను కుటుంబపథక క్లినిక్‌లు తెరవబడినవి

మహబూబ్ నగరంజిల్లా నాగర్‌కర్నూలుతాలూకా పదాయితీ ఎన్నికలలో 7 గ్రామాలలో మొత్తం 44 స్థానాలలో కాంగ్రెసు గెలుపొందినది కమ్యూనిస్టుఅభ్యర్థులకు డ రావతులు లోయినవి

శ్రీమతి పండిట్‌కు 'డాక్టరేట్' డిగ్రీ

లండన్, మే 20

లండన్ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా ఎంపికైన ఎలిజబెత్ రాణితల్లి నవంబర్‌లో తాను చాన్సలర్‌గా పదవీ స్వీకారంచేసిన తరువాత ప్రదానంచేయబోయే అనుగౌరవడిగ్రీలలో ఒకటి ఇండియాహైకమీషనర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు ఎంపిక్యడానికి స్వయంగాఎన్నుకొన్నది ఆమెకు న్యాయశాస్త్రంలో డాక్టరేట్ బిరుదు ఇవ్వబడును

తోడేలు బాలుడు రామునంస్కరణ

వేలాదిరూపాయిలు సంపాదన

లక్నో, మే 20

ఒక సంవత్సరం క్రితం పత్రికలలో ప్రముఖస్థానాన్ని ఆక్రమించిన లక్నో తోడేలు బాలుడు రాము యిప్పుడు బలరాంపూర్ ఆసుపత్రిలో తన వైద్య చికిత్సకు వైశాఖ చెల్లిస్తున్నాడు

లఖింపూర్ స్టేషనాధ్యక్షకనుగొన బడి 1954 జనవరి 17 వ తేదీన తీసుకొని రాబడిన రాము తనను సందర్శించిన వచ్చినవారిముందే విరాళాల రూపంలో వేలాది రూపాయిల్ని సంపాదించాడు

బలరాంపూర్ ఆసుపత్రి సూపరింటెండెంటు డాక్టరు ఎన్. శర్మ పత్రికావిలేఖరులతో మాట్లాడుచు రాము ప్రభుత్వానికి భారంగా లేడని, ప్రభుత్వడబ్బు అతనికి ఖర్చవడంలేదని అన్నారు. ఇప్పుడు రాము పూర్తిగా శాఖాహారి అయినాడు. ముందుఅతడు బాలయిష్టం చూపే పచ్చిమాంసాన్ని జాగ్రత్తగా ఉండి విరమించాడు ఇక్కడు మారినట్లుంటే అయిష్టత చూపుతున్నాడు ముందు నల్లగా ఉంటుండే రాము యిప్పుడు ఎర్రగా తేజస్సుగా ఉన్నాడు

ఫిజియోథెరపీ రాము ఎముకలకు సత్తువ యిచ్చింది కానిఅతనియింకనూ వంగియున్నవి నిలబడగలడు, కాని స్థిరంగా కాదు అతడు మంచి ఆరోగ్యంగా, కులాసాగా ఉన్నాడు తరచు నవ్వుతాడు.

రాము ఫొటోగ్రాఫ్‌లనుపరిశీలించిన తరువాత సిఫిలిస్[నపాయం] రోగ బాధ నత్వ సంక్రమణ ఫలితంగా అతడు అలా పున్నాడని ప్రాంచి శాస్త్రజ్ఞులు తెలియజేశారని డా॥ శర్మ అన్నారు కాని అతనిలో యిప్పుడు సిఫిలిస్ తాలూకు క్రిములేవీ లేవని డా॥ శర్మ అన్నారు

డా॥ శర్మ తోడేళ్ళు రాముకు పెంచినవనే అభిప్రాయంతో ఏకీభవిస్తున్నారు ఇంతకుముందు అతని ప్రవర్తనను ఆసుపత్రి అధికారులు నిర్ణయించలేక పోయారు రాము శరీరంపైన వెంట్రుకలు ఉండటంవలన తోడేళ్ళతో అతడు తీసుకొని రాబడినట్లు డా॥ శర్మ అనుమానించారు

రాము ఆధునిక సమాజంలో నివసించడం విషయంలో మంచి శిక్షణను పొందాడు అతడు చదువును ఖరాబు చేయడం లేదు అతడు కాగా తెలివైనవాడూ కాదు, బుద్ధిహీనుడూ కాదు, సామాన్య తెలివికలవాడు

రాము గత దరిద్రతను తెలుసుకొనడానికి యు పి పోలీసులుగాలిస్తూనే వున్నారు తెరాయి ప్రాంతంలోని కొందరు వనులు అతనినకనుగొనారైలులో ఉంచారనేది మాత్రంనిష్టపడుతున్నది ఆసుపత్రిఅధికారులు రాము జీవితంపై ఒకపుస్తకంవ్రాస్తున్నారు. అదిపోలీసు నివేదిక చేరిన తరువాత పూర్తవుతుంది

[యు- పి. ఐ]

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం

అభివృద్ధికి గ్రాంట్సు

కమీషన్ వ్రశంస

తిరుపతి, మే 20

విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమీషన్‌వారి కమిటీ యిక్కడకు వచ్చిన సమయం ఆంధ్రరాష్ట్రపు ద్వితీయ విశ్వవిద్యాలయమైన శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని కళాశాల భవనాలు, హాస్టల్సు లేబరేటరీలు, గ్రంథాలయం మున్నగునవాటిని పరిశీలించారు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కయారుచేసి యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్‌కు పంపించిన పంచవర్ష ప్రణాళిక పరిశీలనకై కమిటీసభ్యులు యిక్కడికి వచ్చారు

చర్చల అనంతరం కమిటీ ప్రతినిధి విలేఖరులతో మాట్లాడుతూ ఈ విశ్వవిద్యాలయం స్వల్పకాలంలో యింత అభివృద్ధిని గాంచడం కమీషన్ సభ్యుల్ని ఆశ్చర్యచకితుల్ని చేసిందన్నారు. ఈవిశ్వవిద్యాలయం చక్కని ప్రదేశంలో నెలకొల్పబడిందని, మంచి టీచింగు విశ్వవిద్యాలయంగా రూపొందగలదని వారు ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

ఈ విశ్వవిద్యాలయాన్ని స్థాపించినవారి ఆశయాలు నెరవేరేటట్లు యిది అభివృద్ధి చెందడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వచ్చే ఐదేండ్లలో గ్రాంటు లివ్వగలవని వారు ఆశించారు.

యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్ వచ్చేనమావేశం జూన్23వ తేదీన ఢిల్లీలో జరుగుతుంది కమిటీనివేదిక యిందు చర్చింపబడుతుంది

కమిటీసభ్యులు తిరుపతి నుండి తమ తమ స్థానాలకు వెళ్ళారు

నర్వేపల్లి ఉపఎన్నిక

కాంగ్రెసు అభ్యర్థిగా

కోదండ రామిరెడ్డి ఎన్నిక

కర్నూలు, మే 20

ఆంధ్ర శాసనసభకు నెల్లూరు జిల్లా నర్వేపల్లి నియోజకవర్గం నుండి జరుగనున్న ఉపఎన్నికకు కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ వంగల కోదండరామిరెడ్డిని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించినది ఈనియోజకవర్గంనుండి గత ఎన్నికలలో గెలుపొందిన ముఖ్యమంత్రి శ్రీదేవరకొండ గోపాలరెడ్డి అర్హుడు నియోజకవర్గంనుండికూడ ఎన్నికై వుండటంవలన అస్థానాన్ని నిలుపుకొని యిక్కడ రాజీనామా యివ్వడం వలన ఈ ఉపఎన్నిక అవసరమైనది.

శ్రీకోదండరామిరెడ్డిపేరును కేంద్ర పార్లమెంటరీ బోర్డు (అఖిల భారత కాంగ్రెసుకమిటీ) ఆమోదానికై పంపిస్తున్నారు

ఈ ఉపఎన్నిక 1955 జూలై3వతేదీన జరుగుతుంది నామినేషన్ల ఉపసంహరణకు ఆఖరురోజు మే 25

భారతీయ సత్యాగ్రహులపై కాల్పులు

న్యూఢిల్లీ, మే 19

నిన్నటి దినం భారతదేశంనుండి గోవా సరిహద్దులోకి శాంతియుతంగా ప్రవేశించిన సత్యాగ్రహులపై పోర్చుగీసు పోలీసులు జరిపిన కాల్పులగూర్చి వివరంగా నివేదికను అందజేయవలసిందిగా గోవాలోని ఇండియన్ కాన్సులేటును భారతప్రభుత్వం కోరింది

ఈపోలీసుకాల్పుల గూర్చి అధికారంగా ఎట్టివ్యాఖ్య తెలుపడానికి రాజకీయవర్గాలు పోర్చుగీసు చర్యను తీవ్రంగా ఖండిస్తున్నవి.

హిందూ వివాహాల బిల్లు

భారతాధ్యక్షుని ఆమోద ముద్ర

కొత్తఢిల్లీ, మే 19

హిందూ ధర్మశాస్త్ర క్రోడీకరణలో ప్రధానమయినదగు 1955 సంవత్సరపు హిందూ వివాహాల బిల్లు బుధవారమునాడు భారతాధ్యక్షుని ఆమోదాన్ని పొందినది ఇది వెంటనే అమలులోనికి రానలదు

ఈ కేంద్ర శాసనం దేశములోని హిందువులందరికి ఏకరీతిన్వయము నియమంగా చేస్తూ కొన్ని ప్రత్యేక పరిస్థితులలో భార్యాభర్తలలో ఎవరయినా విడాకులిచ్చుటకు అవకాశ మిస్తున్నది

భారతదేశ ఎగుమతి దిగుమతులు

ఎగుమతి పరపతి గ్యారంటీ స్కీముపై పరిశీలన

కొత్తఢిల్లీ, మే 20

ఎగుమతుల ప్రోత్సహించడానికై వాణిజ్య పరిశ్రమల మంత్రాంగంనిర్ధం చేసిన ఎగుమతి పరపతి గ్యారంటీ స్కీముపై ఈ వారాంతంలో సమావేశం కాగల ఎగుమతి దిగుమతి సలహా కౌన్సిళ్ళు పరిశీలించగలవు

ఇది ఎగుమతి దిగుమతి విధానాల పరిశీలించి ప్రభుత్వమునకు తన సిఫారసులు వచ్చే అర్ధసంవత్సరానికై చేయగలవు

1955వ సంవత్సరపు మొదటి రెండు నెలలలో భారత దేశపు ఎగుమతులు విలువ రు 104 73 కోట్లు దిగుమతులు రు 112 23 కోట్లు వీటి మధ్య కల వ్యత్యాసం రు 7,6 కోట్లు, 1954 సంవత్సరపు రెండవ అర్ధభాగంలో ఎగుమతి వ్యాపారముల వ్యత్యాసం రు. 6 81కోట్లు ఉండగలదని భావింపబడుచున్నది (యు పి-ఐ)

ఆంటువ్యాధుల నివేదిక

హైదరాబాద్, మే 20

ప్లేగు - ఏప్రిల్ నెలలో రాష్ట్రంలో ఎక్కడకూడా ప్లేగు సంభవించలేదు నగరము, జిల్లాలలోని ఆంటువ్యాధులు కల ప్రాంతాలలో ప్లేగు నిరోధక చర్యలన్నీ గైకొనబడినాయి

కలరా - రాష్ట్రంలో ఏ భాగంలో కూడా కలరాఉండినట్లు నివేదించబడలేదు అయినా కలరా నిరోధక చర్యలన్నీ తీసుకోబడుతున్నాయి

మశూచికం - మార్చి నెలలో 62 మందికి మశూచికంసోకి 20మంది మరణించగా ఏప్రిల్‌నెలలో 40 మందికి మాత్రమే మశూచికంసోకి 11 మంది మరణించారు. కొరంగాకాదు, వర్ధన్నీ రాయచూరు, మహబూబునగరంజిల్లాలలో మంచి మశూచికం కేసులు ఉన్నట్లు రిపోర్టు అందినాయి హైదరాబాదు నగరంలో ఒకరికి, నిజామాబాదులో మరొకరికి మాత్రమే మశూచికం సోకింది రాష్ట్రమంతటా అందరికి మశూచికంటీకాలు వేయబడుతున్నాయి

కలరా - లింగంపల్లి లోని అంటువ్యాధుల దవాఖానాలో 37 మంది కలరా రోగులు చికిత్స కొరకు చేర్చబడినారు వీరిలో 7 మంది మరణించారు

టైఫాయిడు - ఇదేదవాఖానాలో 44 మంది టైఫాయిడురోగులు చేర్చబడినారు. వీరిలో ఒకరు మరణించారు

పోలియోమెలిటిస్ - లింగంపల్లి లోని అంటువ్యాధుల దవాఖానాలో ఇద్దరు పోలియో మెలిటిస్ రోగులు చేర్చబడినారు.

ఆంధ్రలోవిద్యుచ్ఛక్తి కార్యకలాపాలు

కర్నూలు, మే 20

ఆంధ్రరాష్ట్రంలో 1955 మార్చి నెలలో విద్యుచ్ఛక్తి సరఫరా సుమారు 26 ప్రదేశాలకు అందజేయబడింది అవి పట్టణాలు గ్రామాలపేర్లు ఇవి -

గొల్లపల్లి, పిఠాపురం, కరిపిడి, డెంకాడ ఆముదాలవలస, సింగపురం, అరసవల్లి నరిపల్లి, కడపటి, ధింపాల, చెట్టాయ నూడెం, కొత్తగూడెం, మాదిరాపుపాలెం, పిప్పర, ముదునూరు, కురెళ్ళ గూడెం, కుంగపాడు, కాసాపురం, పిలూరు, ఎర్రగుంట్ల, ప్రుళిచర్ల, అల్లిపురం, పెద్దదేవకూరు, కడిరేడు, మాదిరె, ధోన్

గుంటూరు సబ్-స్టేషన్‌లోమూడు విద్యుత్సారయంత్రాలు పని ప్రారంభించినాయి ధోన్-నంద్యాల మార్గంలో నంద్యాలవద్ద పని ప్రారంభమై ధోన్ వద్ద విద్యుచ్ఛక్తి సప్లయి ప్రారంభించబడింది కర్నూల్ సబ్-స్టేషన్‌లో రెండు ప్రసారయంత్రాల పనిప్రారంభించాయి తాడిపత్రిలోకూడ ప్రసార యంత్రం పని ప్రారంభించింది

మాచ్‌ఖండ్, తుంగభద్ర స్కీముల క్రింద వివిధ దశలలో పనులుసాగుతున్నాయి.

ప్రసారమార్గాల విషయంలో కొనవాడ-రాజమండ్రి లైన్‌లోలగింపుఅన్ని విధాలా పూర్తిఅయింది.

వైజాగ్ నెల్లిమర్ల, జి బి-వర,సింహాచలం, రాజమండ్రి, గుణదల సబ్‌స్టేషనులలో పనులు పూర్తిఅయాయి

గూడూరు - నాయుడుపేట లైన్ పూర్తిఅయింది.

పరిశ్రమలకు ప్రభుత్వ అప్పులు

ఆంధ్ర ప్రభుత్వంచే పరిమితి హెచ్చింపు

కర్నూలు, మే 20

స్టేట్‌ఎయిడ్ పరిశ్రమలచట్టం క్రింద రాష్ట్ర సహాయాన్ని రు 50 వేలనుండి రు 2 లక్షలకు ప్రతి అప్పుదరఖాస్తుపైన హెచ్చించడానికి ఆంధ్ర ప్రభుత్వం ఉత్తర్వు చేసింది 1951 రాష్ట్ర ఆర్థిక కార్పొరేషన్ చట్టంక్రింద ఆర్థిక కార్పొరేషన్ ఏర్పడేవరకూ ఈ హెచ్చింపు అమలులో ఉంటుంది.

ఇంతవరకు ఈ చట్టంక్రింద రు. 50 వేలకు ఎక్కువ అప్పులు యివ్వబడేవి కావు.

రేడియో

హైదరాబాదు

1110 మీటర్లు (730 కిలోసైకిళ్ళు)

ఆదివారం మే 22

ఉ॥5-30 సుప్రభాత్(రి), 6-55 కార్యక్రమసూచిక, 7-00 (తె వా), 7-15 సంగీత పాఠము 7-30 గీతావళి మధుర 7 45 పరశ్శనంగీత్ (ఎ రి), 8 00 (ఆం వా), 8 15(హిం వా), 8-30 సి ఎస్ దేశ్‌పాండే ఖయాల్ 8 45 ఖయాల్ 9 00 ఆలోచనోత్సాహ పిల్లలకార్యక్రమం 9-45 బాలవినోదం ఇది హైదరాబాదు నిజామాబాదు ప్రసారమగు గౌతమ నాటిక బృందగానము ప్రశ్నావళి కథ 10-30 ప్రసార సమాప్తి

మ॥12-30 *ఆకాశవాణి [ఎ రి], 12-50 (మ వా), 1-00 సి ఎస్ దేశ్‌పాండే ఖయాల్ 1-30 గీతాలు (రి), 1-50 (తె వా), 2 00 *ప్రసార సమాప్తి

సా॥ 5-30 *ఖయాల్ 5 45 గీత్ ఆంధ్రసీమాత్యూస్ 6-00 మరాఠీలో కార్యక్రమం 6 30 ఓఫ్ (రి), 6-40 స్థానిక ప్రకటనలు, 6 45 గ్రామసీమ జానపదగీతాలు జి మంగిల 7-00 (తె వా) 7-15 గ్రామసీమ హైదరాబాద్‌లో పండ్లపరిశ్రమ సీతాఫలాల పెంపకము విషశీర్షిక 7-45 (క వా), 8-00 ప్రజాశిక్షణ కార్యక్రమ సమన్వయ మంగభద్రజలాల వినియోగం ప్రసంగము 8-15 జి ఎస్ చంద్రశేఖరరావు 8-30 జి జి నరసన్నలు ప్రసంగం (ఢిల్లీనుండి రిలే) 8-45 జి ఎస్ చంద్రశేఖరరావు 9-00 (ఆం వా), 9-15 (ఉ. వా.), 9-30 'రసరుయి' (విజయవాడనుండి రిలే) 9-45 ఎస్ చంద్రశేఖరరావు 10 30 ప్రసారసమాప్తి.

ఆర్. టి. డి. బస్సులు యిస్తుకు కొలగడానికంటె ముందు పోతున్నవి. 7వ రూట్‌బస్‌లో నెం 9414 గల టికెటుపై 18 జూన్ 55అని తేదీ వడింది

మాజీ గీతపనివారి ప్రయోజనాలు

ఆంధ్ర ప్రభుత్వంచే సర్వే

కర్నూలు, మే 20

ఆంధ్ర ప్రభుత్వం రాష్ట్రమంతటా త్వరలో మాజీగీతపనివారల ప్రయోజనార్థం తీసుకొనవలసిన చర్యలన్నిటిని నిష్పక్షపాతపరచడ నిర్ణయించినదని తెలుస్తున్నది. రాజానిష్పక్షతచర్యలు వారిలోనిదుర్యోగతీవ్రతను తెలుసుకోవడానికిజరిగే సమూలాన పరిశీలన పూర్తి అయినతెంటనే ప్రవేశపెట్టబడును.

ఈసర్వేను జరుపుతున్న కొలిమ్యాభోడ్డువారు చాలకుండి మాజీ గీత పనివారు పేరేపనులు చూచుకోవడంవలన ఈపనిలో కొంత ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. వారినంఖ్య ఖచ్చితంగా తెలియడంలేదు కూడ

మద్యనిషేధ దర్యాప్తు కమిటీ

ప్లానింగ్ కమిషన్ నియమించిన మద్యనిషేధ దర్యాప్తుకమిటీ ఆంధ్రలో పరిశీలనకు మంగళవారాన కొనుగోలు కు వెళ్ళినది

కొనుగోలుకు అయలుదేరేముందు మిశటీ మాజీగీతపనివారు తదితర ధికారులుకలిసి వారిసాక్ష్యాన్ని వ్రాసుకొన్నది.

21—5—55 శనివారము
22—5—55 ఆదివారము

ఉ॥ 11—30 గం॥ ప్రత్యేక ఉదయపు ఆటలు.

భరణి వారి

చండి రాణి

తారాగణం - భానుమతి, యస్.టి.రామారావు, రేలంగి

దిల్ షాద్ టాకీస్

హయిద్రాబాదు

10 వ మహత్తర వారము.

ఫిలిమ్‌స్థాన్ వారి మ్యూజికల్ చిత్రము

"నాగిన్"

వైజయంతిమాల యొక్క గేవాకలర్స్ నృత్యములతో.

దిల్ షాద్ హయిద్రాబాదు.

ఆటలు సమయములు 3-15, 6-15, 9-30 గం॥

ఈ రోజున

3-30 గం॥ గొప్ప విడుదల.

తస్వీరిస్తాన్ వారి

"నఖబ్"

తా: మధుబాల, షమ్మికపూర్, ఆషామధుర్, అజిత్, హీరాలాల్, మారుతి.

రాయల్ మినర్వా క్రిష్ణ

గిరిష్ చిత్రా రిలీజ్.

9 వ సంయుక్త వారము

...సారథి చిత్రం...

రోజులు మారాయి

(తెలుగు)

తారలు - నాగేశ్వర్రావు, సి. యస్. ఆర్, రేలంగి, జానకి, హేమలత, అమ్మాజి.

రాజేశ్వర్ సికింద్రాబాద్. రాజరాజేశ్వరి వరంగల్.

నేడు 3 ఆటలు - 2-30, 6-15, 9-30 గం॥

[Cinas.] ఆల్ ఇండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.

గొప్ప ఈద్ ఆకర్షణ.

'సల్ తనత్'

స్టేట్ పిక్చర్‌హౌస్

హయిద్రాబాదు.

చిత్ర సికింద్రాబాదు.

ఈ అద్భుత ప్రేమగాథలో దిలీప్‌కుమార్, నిమ్మి ప్రదర్శించిన ప్రేమను చూచి ఆనందించండి.

సన్నీ ఆర్ట్ ప్రొడక్షన్స్

"ఉడన్‌ఖటోల"

తా దిలీప్‌కుమార్, నిమ్మి, సూర్యకుమారి, ఆగ, జీవన్, రూప్‌మాల.

ఈద్ ఆకర్షణీయ చిత్రము

జమ్ జుద్ అశోక్

హయిద్రాబాదు, హయిద్రాబాదు.

Trupix శ్రీ నివాస్ పిక్చర్సు బెంగుళూరు రిలీజ్

నేటి రాత్రి నేటి రాత్రి



విలాస పురుషులు పత్రికలు, విమర్శకులు అందరు చాల పొగడిన చిత్రము,

వి. యస్. పి. పిక్చర్సు వారి

'అడ బిడ్డ' తెలుగు

తారాగణం రేలంగి, జోగారావు, రమణారెడ్డి, అమర్‌నాథ్, కాంచన్, పుష్పలత, హేమలత, అమ్మాజి.

ఒకే పర్యాయము సాగర్ ప్యారమౌంటు చౌదరి

(Trupix) హయిద్రాబాదు. సికింద్రాబాదు వరంగల్

ప్రస్తుత విద్యా విధానం

రాష్ట్రపతి తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, మే20

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ యిక్కడ హరిజన ఉద్యోగాల వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ ప్రస్తుత విద్యావిధానం నిరుద్యోగుల్ని ఉత్పత్తి చేయడమేగాక మన విద్యార్థుల్ని తప్పుడు మార్గాన పడవేసి వారు ఏమీ చేయలేనట్లు చేస్తున్నదన్నారు

రాష్ట్రపతి యిలా అన్నారు మన జాతీయోపన్యాసాలు మన మాజీ పాలకులు రూపొందించిన ఈ విద్యావిధానంవలన తీరవు. ఈ విద్యావిధానం నిరుద్యోగుల సంఖ్య పెరగడానికి ప్రత్యక్షంగా తోడ్పడుతున్నది విద్యావంతులలో నిరుద్యోగం యింత ఎక్కువగా ఉండడానికి యిదే కారణం.

"నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలంటే ప్రస్తుత విద్యావిధానాన్ని, మార్చి కష్టించి పనిచేయడం హీనం కాదని యువకులలో భావం ఏర్పడేటట్లు చేయాలి. యువ తరంవారు చేతిపనులు, కుటీరపరిశ్రమలపట్ల మంచి వైఖరిని వృద్ధి చేసుకోవాలి. ప్రస్తుత విద్యావిధానంలో అవసరమైన మార్పులుచేయాలని ప్రభుత్వ ఆశయం అని రాష్ట్రపతి అన్నారు.

(యు-పి ఐ-)

హైద్రాబాదు-(ద) స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ లిమిటెడ్ (క్రెడిటర్స్ వాలంటరీ లిక్విడేషన్)

1913 సం॥ ఇండియన్ కంపెనీల చట్టం యొక్క 209—జి సెక్షన్‌కు అనుగుణంగా పై కంపెనీ క్రెడిటర్ల సమావేశం మెసర్స్ లిటిల్ అండ్ కో., సొలిసిటర్స్ అండ్ పబ్లిక్ నోటరీస్ సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్ బొంబాయి-1 కార్యాలయమందు 1955 సం॥ జూన్ 8 వ తేదీ సాయింత్రము 4-0 గంటలకు జరుగునని ఇందుమూలముగా నోటీసు యివ్వడమైనది. ఆ సమావేశ ఉద్దేశము గత సంవత్సరము కంపెనీను మూసివేసిన సందర్భములో జరిపిన చర్యలు, లిక్విడేటర్లు జరిపిన వ్యవహారాలుప్రవేశపెట్టబడును. కంపెనీ మూసివేసిన పరిస్థితిపై ఒక ప్రకటన కూడ వివరాలతో సమావేశమందు ఉంచబడును.

1955 సం॥ మే 20 వ తేదీన జారీచేయబడినది.

సం॥ నౌషిర్ యస్. చినాయ్
లిక్విడేటర్.

116, పాత్కుపీథి,
సికింద్రాబాదు

కావలెను

దేవరకొండలో తమ స్వంత బాధ్యతతో గోలకొండ పత్రికను అమ్ముటకు ఏజంటు కావలెను.

వివరములకు

మేనేజరు
గోలకొండ పత్రిక

కాంగ్రెసు వాదులు, సోషలిస్టులు

శత్రువులు కారని శ్రీ ఆశోకమెహతా

నాగపూర్, మె20

ప్రజాసోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీఅశోకమెహతా, ఎం పి గోండియావద్ద ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ కాంగ్రెసు వాదులూ, సోషలిస్టులూ శత్రువులు కారని అన్నారు. సోషలిస్టు సిద్ధాంతాలపై దేశాన్ని నిర్మించాలంటే అదర్శం యిరువురకూ ఉన్నదని ఆయనన్నారు

ఇంతకుముందు సోషలిజాన్ని వ్యతిరేకిస్తూ వచ్చిన కాంగ్రెసు వాదులు సోషలిజం మాత్రమే సామాన్య మానవుని ఆర్థికవ్యవస్థను పునర్నిర్మించగలదని గమనిస్తున్నారని శ్రీ మెహతా పేర్కొన్నారు

కాంగ్రెసు చేసిన మంచి పనుల్ని తాను అభినందించేటప్పుడు తాను కాంగ్రెసులో చేర గోరుతున్నట్లు వదంతి జరిగింది. కాని యిది నిజం కాదు.

ప్రభుత్వ పంచవర్షప్రణాళికను ప్రస్తావించి ప్రజాస్వామ్యయుతమైన ఈ ప్రణాళిక భూమిని పంపకం చేయడంలో విఫలమయింది. ఆచార్య వినోబా భావే తనమన్యాను జయప్రదంగా పరిష్కరించారన్నారు నేటి సమాజంలో అసంతృప్తిని తొలగించడానికి భూమి, ఐశ్వర్యం పంపిణీ జరగడం; అధికార వికేంద్రీకరణం అవసరమని శ్రీమెహతా అన్నారు

కాంగ్రెసు మహాసభ ప్రదేశం

స్థల నిర్ణయానికి కమిటీ ఏర్పాటు

జలంధర్, మే 20

వచ్చే జాతీయ కాంగ్రెసు మహాసభను ఎక్కడ జరపాలనే విషయాన్ని పరిశీలించి అంతిమ నిర్ణయాన్ని చేయడానికిగాను పంజాబ్ కాంగ్రెసుకార్యవర్గం నిన్న ఇద్దరు సభ్యులుగల కమిటీని నియమించినది దానిలో పి.సి.సి అధ్యక్షుడు జ్ఞాని గురుముఖ్ సింగ్ ముసాఫిర్, కేంద్రప్రభుత్వ వర్క్సు గృహవసతి మంత్రి సర్దార్ స్వర్ణ సింగ్ సభ్యులు.

కాంగ్రెసు మహాసభ జరిగే ప్రదేశం అమృతసర్‌గాని, జలంధర్‌గాని అయివుండుటందని తెలుస్తున్నది

ఈరెండు ప్రదేశాలలో సభ్యులు పర్యటించారు

కాంగ్రెసులో చేరండి

నిమ్నజాతులకు విజ్ఞప్తి

సికింద్రాబాద్, మే 20

రాష్ట్ర సాంఘిక నిమ్నజాతివెనుకబడినవారి ప్రధానకార్యదర్శి శ్రీ వి. మల్లేంద్రరావు కాంగ్రెసు పంక్తిలో సభ్యులుగా చేరవలసిందిగా షెడ్యూల్డు కులాలవారికి విజ్ఞప్తి చేశారు పెడరేషన్ లోగడనే కాంగ్రెసులో విలీనమయిందనే విషయాన్ని జ్ఞాపకంచేస్తూ వివిధ జాతినిర్మాణ ప్రణాళికలలో ప్రభుత్వంతో సహకరించవలసిందిగా ఆయన నిమ్నజాతులకు విజ్ఞప్తి చేశారు అదేవిధంగా దళితజాతి సంఘం హరిజన సేవక సంఘంమున్నగు యితర సంస్థలతో కూడా వారు సహకరించాలి

(ఎ.ఎన్ ఎస్)

జెర్మన్ కట్టర్

గజ్జి కురుపులు, తెగులు, పుర్ర వ్రాధులను నివారించు చేంబును కలంకు చర్మమును సంరక్షించును

స్నేక్ గ్రిప్ వాటర్

బిడ్డల ఆరోగ్యమును కాపాడును మరియు వాళ్లను ఎల్లప్పుడు హర్షింప జేయును

యిది అన్ని బోళ్ల దొరుకును

భాగేలూ ప్రేమచంద్ ఎండ్ కంపెనీ లిమిటెడ్
స్టాకిస్టులు పురన్ చంద్ రన్ చోడ్ దాస్ అండ్ సన్స్.
హయిద్రాబాదు, సికింద్రాబాదు.

కరీంనగరంజిల్లా భూదాన మహాసభ

వన్నారం గ్రామంలో ప్రారంభం

వన్నారం [కరీంనగర్] మే 20

కరీంనగర్ జిల్లా భూదాన మహాసభ వన్నారంలో నేటి ఉదయం ప్రారంభమైనది.

వన్నారం గ్రామపంచాయతీ అధ్యక్షులు పి సుల్లేరం భూదాన సేవకుల ఆహ్వానిస్తూ గత రెండు సంవత్సరాల నుండి తమ గ్రామము ప్రాధాన్యత వహించుచున్నదని తమ నాయకుడు గ్రామసేవకుడను ఎమ్. నరసింగరావు గారినాయకత్వమున నిరంతరంగా శ్రమదానంలో పాల్గొంటున్నారని ఒక పాఠశాల భవనాన్ని, ఒక రోడ్డును ఒక విశ్రాంతి గృహాన్ని నిర్మించారని గత ఆరుమాసాలనుండి ఒక ఖాదీ కేంద్రం నిర్వహింప బడుతున్నదని ఈ గ్రామ కార్యకలాపాలు బహుముఖులా అభివృద్ధి చెందుచున్నవని తెలిపారు 'వన్నారం గ్రామస్తులకు పలు విధములా పనులు దొరుకుచున్నవి గ్రామస్తులకు ఈచర్యలన్నీ లాభదాయకంగా పరిణమిస్తున్నవి ముఖ్యంగా పేర్కొనవలసిన విషయ మేమంటే ఇక్కడి ఇరవైమంది బాల బాలికలు ఈవేనవిలో నూలు పడకచున్నారు కడువస్త్రములై స్వయంగా నూలు పడకగొనుటకు నిర్ణయించుకొన్నారు. వీరు స్వావలంబన ఆకర్షాన్ని స్వీకరించుట నిస్సందేహంగా ప్రధానమైన విషయమే- శ్రమదానంవల్ల ఇక్కడ మూడు బావులు త్రవ్వబడినవి,' అని సూచించారు శ్రీ సుల్లేరం-

ఈగ్రామ గ్రంథాలయ భవనానికి బిబీ జాగీర్దారు కంపెనీ యొక్క పుల్లయ్య తమ విరాళాన్ని ఇచ్చినారు- వన్నారంలోనూ జాబా పోచంపల్లివలె త్వరలో మద్యనిషేధాన్ని ప్రజలు స్వయంగా విధించుకొనగలరు-

శ్రీయుతులు చుండి జగన్నాథం ఎం- నరసింహారావుగారలు అతర్వాత మాట్లాడినారు- ఎవరెవరు ఎంత పని చేయవలసినది స్వయంగా నిర్ణయించుకొని వానిని పూర్తి చేయాలనిరోనారు వీరు-

శ్రీచుండిజగన్నాథం తమ ప్రసంగంలో ఇలా తెలిపారు-

"ఆచార్య వినోబా భావే సంకేతాన్ని గ్రహించి కార్యోన్ముఖులయినట్లు సాంఘికవిప్లవాన్ని తీసుకొనివచ్చుటకు ఆచార్య వినోబాభావే ఒక అపురూపమైన మార్గాన్ని చూపించారు దాన్ని మనం అనుసరిద్దాము ఆ గాంధేయతత్వమునకభిన్నమైనది కాదు అస్పృశ్యత నివారణకై మహాత్ముడు అధికకృషి చేసి సవర్ణ హిందువుల హృదయాల్లో వారికి గౌరవమైన స్థానాన్ని కల్పించారు మనస్వాతంత్ర్య పోరాటానికి కూడా ఈవిధంగా వీరు రూపురేఖలు దిద్దారు. విదేశీయుల గౌరవంగా వెళ్ళిపోమ్మని నలభైఇవ్వడంతో పాటు దేశీయులు స్వేచ్ఛపొందినటులు భావింపమని చెప్పారు. గాంధీజీ ప్రతి సమస్యను చేపట్టి దానివల్ల ఇతరులపై చెడుప్రభావం కలుగకుండా సామరస్యంగా పరిష్కరించుటకు మార్గాన్ని సుగమంచేశారు వినోబాజీకూడా వారి మార్గంలోనే భూస్వాములకు బీదప్రజలపట్ల వారికిగల కర్తవ్యాన్ని నిర్వహింపవలసినదిగా ఉద్బోధించారు- భూములు లేని ప్రజల ఉద్ధరించుటకు పూనుకొన్నారు భూదాన ఉద్యమములో అంతాపాల్గొనవలసి ఉన్నది"

"భూదాన ఉద్యమం పెరుగుతున్న ఉద్యమం-దీనిలో అంతా పాల్గొనవలెను. కాంగ్రెసువారు సోషలిస్టులు తదితర మిత్రులు అంతా ఈఉద్యమానికి సంపూర్ణసహాయసహకారాలు ఇవ్వవలెను ఈజిల్లాలో భూములు విరాళం ఇచ్చినవారు దత్తసంఘాలుగా ఏర్పడినారు ఈఉద్యమానికి తోడ్పడుతున్నారు పి డి-ఎఫ్-వారు ఇతరపక్షాలవారు ఈఉద్యమానికి సహకారాన్ని ఇస్తుండటం ముదావహమైనవిషయం- కమ్యూనిస్టులు కూడా దీనిలో పాల్గొనవలెను-

శ్రీ నరసింహారావుగారు కూడా జగన్నాథంగారు వెల్లడించిన అభిప్రాయాలతో ఏకీభవిస్తూ మాట్లాడినారు-

(ఎ-ఎన్-ఎస్-)

మంచిర్యాల టౌనుమునిసిపాలిటీ

జాగీర్దారీ బండ్లపన్ను రద్దు

హయిద్రాబాద్, మే 20

ఈప్రకటన అధికార గజెటులో ప్రచురితమైన ఒక నెల తరువాత మంచి మంచిర్యాల టౌను మునిసిపాలిటీపన్నులలోపల ఈక్రింది పదరింపబడిన రేట్లు ప్రకారం జాగీర్దారీ పన్ను, బండ్ల పన్ను వసూలుచేయుటకు రాజప్రముఖులు మంజూరీఇచ్చారు

జాగీర్దారీ పన్ను

1 ఎనిమిది చక్రముల మోటారు లారీ రూ 4 ప్రతిదినం, 2. నాలుగు చక్రముల మోటారు లారీ రూ. 2 ప్రతిదినం, 3 మోటారు సైకిలు రూ 8 అణాలు ప్రతిదినం, 4 ఆరుచక్రముల మోటారు లారీ రూ 3 ప్రతిదినం, 5 నాలుగు చక్రముల మోటారు కారు రూ 1 ప్రతిదినం.

అద్దెకివ్వబడని బండ్లకు ఏడాదిపన్ను

1 నాలుగు చక్రముల మోటారు కారు రూ 30, 2 మోటారు సైకిలు రూ 12, 3 సైకిలు రూ. 3, 4 రెండు చక్రముల బండి రూ 21, 5. టాంగా రూ 10, 6 ఒంటెద్దుబండి రూ 1.

అద్దెకివ్వబడు బండ్లకు ఏడాదిపన్ను

1. ఎనిమిది చక్రములమోటారులారీ రూ 100, 2.ఆరుచక్రముల మోటారు లారీ రూ. 60, 3 నాలుగుచక్రముల మోటారు లారీ రూ 50, 4. సైకిలు రూ. 5, 5. రెండెద్దులబండి రూ 10 6 ఒంటెద్దులబండి రూ 4, 7 రెండు చక్రములబండి రూ 8.

మున్నూరు కాపు మహాసభ

వరంగల్ మే 18

జూన్ 4, 5 తేదీలు, ఆదివారములలో భువనగిరిలో అఖిల హైద్రాబాదు మున్నూరు కాపు చతుర్థ మహాసభ జరపబడును ఇట్టిమహాసభకు శ్రీవిరంగారావు, అధ్యక్షులుగారు అధ్యక్షతవహింతురు.

ఈమహాసభలోనే మున్నూరుకాపు సోదర,సోదరీమణుల విద్యా, నైతిక, వాణిజ్యాంశ, సాంఘికాభివృద్ధికి సంబంధించిన విషయాలపై చర్చ జరుగును

వరంగల్ మున్నూరు కాపు సంఘము

వరంగల్, మే 18

వరంగల్ మున్నూరు కాపు సంఘ 2వ సమావేశము హన్మకొండలో శ్రీ. ఉపేందర్ రావు, ప్రధాన కార్యదర్శి గృహమునందు మే 23వ తేదీన జరుగనుంది ఈ సమావేశములో భువనగిరిలో జరుగు మహాసభకు కలపబడు తీర్మానాలు కార్యవర్గసభ్య సమావేశమునందు సిద్ధము చేయబడి పంపబడును

వరంగల్ శాఖ తరపున శ్రీ బొజ్జం నర్సింహులు, శ్రీ బి రంగారావు గార్ల అధ్యక్షతన జిల్లాస్థాయి సభ జరుపబడును.

నిర్బంధ విద్యా బోధన

పాఠశాలపు భావమని మైసూర్ ముఖ్య మంత్రి

బెంగ్లూర్, మే 20

మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ- హనుమంతయ్య నిర్బంధవిద్యాబోధన అనే భావము ఈకాలమునకు సరికాదనిన్నారు బెంగ్లూర్‌లో అభిప్రాయపడినారు-

ప్లానింగ్ మరియు డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహా బోర్డు సమావేశంలో మాట్లాడుతూ నిర్బంధ విద్యాబోధన అనునది ముప్పది సంవత్సరాల క్రితం ప్రచారం చేయబడినదని, అనాడు పాఠశాలలకు తగినంతమంది విద్యార్థులు దొరకకపోయేవారని, నేడు ప్రజలు తమ విద్యావసరాల తీర్చవలసినదిగా ప్రభుత్వం ముందుకు వస్తున్నారని ప్రభుత్వాలే తీర్చలేని స్థితిలో ఉన్నవని వీరన్నారు-

ఉద్యోగాల కేటాయింపు

ప్రభుత్వ నియామకపు నిష్పత్తి

కర్నూలు, మే 20

ప్రస్తుతపు పత్తరువులకింద ప్రభుత్వోద్యోగాలలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన జాతులకు కేటాయింపుల ఉద్యోగాలలో, వారికి దినువ నిష్పత్తిలో అవి కేటాయించ బడుతున్నాయి

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు. ప్రతి 20 కి 3. వెనుకబడిన జాతులు ప్రతి 20కి 5. బహిరంగపోటీ ప్రతి 20 కి 12.

ఆంధ్ర రాష్ట్రం యేర్పడిన తరువాత 1951 జనాభా లెక్కల ప్రకారముచూస్తే రాష్ట్రంలో పైకులాల జనాభా 100 కి 16 వుంది. జనాభా ప్రాతిపదికపై ప్రభుత్వం వుద్యోగాల కేటాయింపు నిష్పత్తిని పునః పరిశీలించి, దానిని దినువిధంగా మార్చడానికి నిశ్చయించింది

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు 100కి 16 వెనుకబడినజాతులు 100కి 25 బహిరంగ పోటీ 100కి 59

ఈ మార్పు కారణంగా, ఉద్యోగాల రొటేషనుకు మరి రిటరన్సు కలుపబడ గలవు ఈ రిటరన్సు వివరాలిక

21వ టర్ను బహిరంగపుపోటీ 22వ టర్ను షెడ్యూల్డుకులాలకు, షెడ్యూల్డు తెగలకు ప్రత్యేకింపు, 23వ టర్ను బహిరంగపుపోటీ, 24 టర్ను వెనుకబడిన జాతులకు ప్రత్యేకింపు, 25 వ టర్ను బహిరంగపు పోటీ

ఈ 25 టర్నుగల జాబితా జాబితా గవర్నమెంటు డిపార్టుమెంటులో 25 వ టర్ను వెనుకబడ్డ జాతులకు ఇవ్వబడుతుంది. తత్పరిణామం 11 వ తేదీనుంచి అమలులోకివస్తుంది- ఈ రొటేషను ఇప్పుడు మళ్ళీ క్రొత్తగా ప్రారంభంకాదు గతసారి ఎక్కడ ముగిసిందో అక్కడ ప్రారంభమై ఈ వరుసలో నాలుగు డిపార్టుమెంటులు పూర్తిఅయ్యేవరకు సాగుతుంది-

కళా ఖండాల కొనుగోలు సంఘం

న్యూఢిల్లీ, మే 20

న్యూఢిల్లీలో జాతీయ మ్యూజియం జాతీయ కళా మందిరం, వీటి నిమిత్తం చిత్తరువులనూ, శిల్పాలనూ, పాత్రముఖ్యం గల జాతి ప్రతులనూ, వస్త్రాలనూ, తదితర చిన్నరకం కళావస్తువులనూ కొనడానికై కళా ఖండాల కొనుగోలు సమితి యీ నెల 24,25 తేదీలలో బొంబాయిలో ప్రిన్స్ ఆఫ్ వేల్స్ మ్యూజియం లో సమావేశమవుతుంది.

కళా వస్తువులను అమ్మగోరేవారు, ఆయా కళావస్తువుల పూర్తి జాబితానూ, వాటికి తాము కోరుతున్న ధరలనూ జతపరుస్తూ క్రింది చిరునామాకు యీ నెల 25 వ తేదీలోగా వ్రాయాలి

"శ్రీ ఎ ఎన్ ఠాకూర్, విద్యాశాఖ ఆఫీసర్, విద్యామంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ."

జాబితా వ్రాతి కొరకు దానిని కొంటాయిలో ప్రిన్స్ ఆఫ్ వేల్స్ మ్యూజియం డైరెక్టరుకు పంపాలి.

కళావస్తువులను అమ్మగోరే వారంతరూ వాటిఖర్చులు భరిస్తూ, తమ బాధ్యతపై బొంబాయిలో ప్రిన్స్ఆఫ్ వేల్స్ మ్యూజియం డైరెక్టరుకు పోస్టు ద్వారాగాని, తమ ప్రతినిధిద్వారా గానిపంపాలి, లేదా తామే స్వయంగా అయనకు అందజేయాలి.

ఇండియాలోని ఇండోనీషియా రాయబారి

న్యూఢిల్లీ, మే 20

ఇండోనీషియాలోని ఇండియా రాయబారి తయాబ్జీ ఈ ఆదివారం నాడు జోర్జాకార్టీలోని ఉపమేదాదుసీదుక ఒక దీపాన్ని బహూకరించనున్నాడు- యు-కే- లోని భారత హైకమీషనరు శ్రీమతి విజయలక్ష్మి పండిత్ వద్దన ఈదీపము బహూకరింపబడుతున్నది- [యు-పి-ఐ]

న్యూయార్క్ వ్రత్తి

న్యూయార్కు- మే 20	
ప్రారంభము	33 10
ముగింపు	34 04

ఉద్యోగాలు

హైద్రాబాద్, మే 20

కథన్యూస్‌లేఖ -

నాగర్‌కర్నూలు డిప్యూటీకలెక్టరు శ్రీమోహిద్దిన్ షబ్బీర్ ఖద్దూం అసిస్టెంటు కలెక్టరు శ్రీ పి. లాల్‌శివరాం స్థానానికి తగాదాలా చేయబడినారు.

ఈక్రింద పేర్కొనబడినఅసిస్టెంటు సెటిల్మెంటు కమీషనర్ల తగాదాలాలకు మంజూరివ్వబడింది -

వరంగల్ అసిస్టెంటు సెటిల్మెంటు కమీషనర్ శ్రీ మొహమ్మద్ ముస్లీయుద్దీన్ పార్టి నెం 4 నుంచి వరంగల్ పార్టి నెం. 2 కు

వరంగల్ పార్టి నెం 2 లోని అసిస్టెంటు సెటిల్ మెంటు కమీషనరు శ్రీ మొహమ్మద్ హబీబుల్లా పార్టీ నెం 4 కు శ్రీ ముస్లీయుద్దీన్‌స్థానానికి తగాదాలా చేయబడినారు

ఈక్రింది శాఖాధికారులకు పోస్టులకు మంజూరీ ఇవ్వబడినది -

సెలవుపై వెళ్ళిన శ్రీ అబ్దులాబేగ్ స్థానానికి రాజారావు తహశీల్దారు శ్రీ జగన్నాథరావు తల్కర్లీని అసిస్టాంటు డిప్యూటీ కలెక్టరుగాను, శ్రీజగన్నాథరావు తల్కర్లీస్థానానికి భానా పూరు నాయక్ తహశీల్దారు శ్రీ అబ్దుల్ అజీజ్‌కు రాజారావు తహశీల్దారుగాను ప్రమోటు చేయడమైనది

వైద్య ఆరోగ్యశాఖ -

ఉస్మానియా వైద్యకళాశాల అనాటమీశాఖ రీడర్ శ్రీ సయ్యద్ వకీర్ అహ్మద్ కాలేజీ వేసవి సెలవులలో 1955 మే 15 నుంచి జూన్ 15 వరకు అరేబియా దేశానికి, ఇతరయాత్రాస్థలములకు పోవుటకు అనుమతి ఇవ్వబడింది-

శ్రీ ఇ. యం- దవఖానాసైద్యశాఖాధికారి డా॥ యస్- హెచ్- రాంగోపాల్‌కు 1955 ఏప్రిల్ 20 వ తేదీనుంది 61 రోజుల ప్రివిలేజ్ సెలవు మంజూరయినది- సెలవు అయిన తరువాత ఆయన అదే పదవిలో డ్యూటీలో చేరుతారు-

మలేరియా ఆఫీసరు డి- సంజీవరావు కాలేజ, అయిన తన సెలవును పొడిగించకూడదనుకుంటే, ఆయనకు తీసుకొను తేదీనుంచి 31 రోజుల ప్రివిలేజ సెలవు మంజూరయినది-

జాలైలో రజకమహాసభ

హయిద్రాబాద్, మే 19

ఉభయనగరాల రజకమహాసభ వీరి వివిధ సమస్యల చర్చించి తీవర్గసంక్షేమానికి కృషిచేయుటకయి వచ్చేజూలై నెలలో ఒక మహాసభను జరుపుకొంటున్నారు.

సికింద్రాబాద్ రజకసంఘ కార్యవర్గ సమావేశం మహాసభ జరుపుటకై నిర్ణయాన్ని తీసుకొన్నది

అఖిలభారత ధోబీమహాసభ అధ్యక్షులు శ్రీరామలింగం ఎం పి ఈ మహాసభకు అధ్యక్షతవహిస్తారు

ఈసంఘం కార్యకర్తలవారికి అవసరమయ్యే అన్నివస్తువుల సరసతరలకు వారికి అందచేయుటకై ఒక సహకార సంస్థను స్థాపించనిర్ణయించినది

పంచాయితీ ఎన్నికలలో కాంగ్రెసు విజయం

బోధన్, మే 20

బోధన్ తాలూకా వసంగల్, అంజల్, కైగిరి, సాగం గ్రామాల పంచాయితీ ఎన్నికలలో కాంగ్రెసు 40 స్థానాలను పొందినది

నాగరకర్నూలు జిల్లా శాంపూరులో 6 స్థానాలు లభించినవి

మరికొన్ని గ్రామాలలో ఎన్నికల ఉద్యమం జోరుగా జరుగుతున్నది

ఫిల్ములపై కంట్రోలు

విమర్శలకు వానన్ సమాధానం

మద్రాసు, మే 20

భారత ఫిల్ము ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎస్. వానన్ ఒక ప్రకటన చేస్తూ ఫిల్ములపై మరింత ప్రభుత్వ కంట్రోలును కోరుతూ కొంతమంది విమర్శించడానికి తీవ్రంగా ఖండించారు

శ్రీ వానన్ ఈ విషయమై యింకా యిలా తెలుపుతున్నారు. కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ మంత్రాంగము చే ఆమోదించబడితే తప్ప ఫిల్ములూడ ప్రదర్శించబడటం లేదు. ఇది జరిగినా ఫిల్ములలో అభ్యంతరకరమైన దృశ్యాలు కనబడితే ఆ విషయాన్ని ఫిల్ము సెన్సార్ బోర్డుకు నివేదించి తరిపాలనా స్థాయిలో దీన్ని సవరించడానికి ప్రయత్నించాలి. అంతేగాని మొత్తం పరిశ్రమనే విమర్శించడం సరికాదు

పరిశ్రమ సెన్సార్‌ను వ్యతిరేకించడమన్నా అధిక సెన్సారింగ్ మాత్రం కూడదని వానన్ అన్నారు. సెన్సార్ పిచ్చిలోని అక్రమ కోతలు తెలపడం చలనచిత్రాల అభివృద్ధికి భంగకరమగుతున్నదని ఆయన పేర్కొన్నారు.

[యు-పి-ఐ-]

అఖిల హైద్రాబాద్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్

మహాసభల అధ్యాపనంపు సభ్యుల సమావేశం మే 22వ తేదీ సాయంత్రం 4 గంటలకు రాంకోఠిలోని బిలిక్ మెమోయల్ హాలువద్ద జరుగును.

హైద్రాబాదు-(ద) స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ లిమిటెడ్ (క్రెడిటర్స్ వాలంటరీ లిక్విడేషన్)

1913 సం॥ ఇండియన్ కంపెనీల చట్టం యొక్క 209—జి సెక్షన్ ననుసరించి పైన చెప్పబడిన కంపెనీ సభ్యుల సామాన్య సమావేశము మెసర్స్. లిటిల్ అండ్ కో., సొలిసిటర్స్ పబ్లిక్ నోటరీస్, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్ బొంబాయి-1 కార్యాలయములో 1955 సం॥ జూన్ 8 వ తేదీ సాయింత్రము 4-30 గంటలకు జరుగునని యిందుమూలముగా నోటీసు యివ్వడమైనది. ఈ సమావేశమందు గతసంవత్సరము పై కంపెనీను మూసివేసిన సందర్భములో జరిపిన చర్యలు లిక్విడేటర్లు జరిపిన వ్యవహారాలు ప్రవేశపెట్టబడును. కంపెనీ మూసివేసిన పరిస్థితిపై ఒక ప్రకటన కూడ వివరములతో సమావేశమందు ఉంచబడును.

1955 సం॥ మే 20 వ తేదీన యివ్వడమైనది.

సం॥ నౌషిర్ యస్. చినాయ్
లిక్విడేటర్.

116, పాత్కుపీథి,
సికింద్రాబాదు-(ద)

నేటిరాత్రి నేటిరాత్రి

ఇంపైనపాటలు, సొంపైన నృత్యములు, ప్రేమ సాహసములతోకూడిన చిత్రం.

"హారె - అరబ్"

తారలు. శశికళ, ప్రదీప్‌కుమార్, చిత్ర, గోప, వజ్ర, ఓంప్రకాశ్, షమ్మి.

నిర్మాత దర్శకులు పి. యస్. ఆరోర.
సంగీతము గులాం మహమ్మద్.

ప్యాలెస్ కమల్

హయిద్రాబాదు.

మనోహర్ సికింద్రాబాదు.

సిటిటాకీస్ రాయ్‌చూరు.

Trupix ఎ. జి. యఫ్. డి. రిలీజ్

అమ్మకమునకు

(1) సెకండ్‌హ్యాండు హ్యాండ్‌ప్రెస్సు- డెమ్మీసైజు.
(2) " " కార్డుబోర్డు కట్టింగుమిషన్.
(3) " " యెవరివేయింగుమిషన్ కి టన్ను.
(4) " " ఇంగ్లీషు ప్రింటింగ్ మిషన్. డబల్ డిమ్మీ- బ్రెమ్నర్ మేకర్.
(5) " " ఇంగ్లీషు కేసులు.

పై వస్తువులను ఈ కార్యాలయములో చూచికొని బేరమాడవచ్చును.

మేనేజరు,
గోలకొండ పత్రిక.

ఈద్ ఆకర్షణీయ చిత్రం

వినోదము ఉత్సాహముకొలుపు మనోరంజకమైన గాథ.

ఫిల్మిస్తాన్ వారి ఘనమైన కానుక

'జాగ్రతి'

తా॥ అభిభట్టాచార్య, బిపిన్‌గుప్త, రతన్‌కుమార్, రాజ్‌కుమార్.

దర్శకత్వం - సత్యజోన్. సంగీతము - హేమంతకుమార్.

దీపక్ మహల్ — హైద్రాబాదు

రేపటినుండి శుక్రవారం

ప్యారడైజ్ సికింద్రాబాదు.

అనార్కలి
తెలుగు

నేటిరాత్రి

రీగల్ హయిద్రాబాదు.

PRINTED PRINTED AND PUBLISHED BY K. RAMAIYAH GUPTA B.A., FOR HIM ON VENKATA [illegible] 4B, [illegible] KANDI, SECUNDERABAD.